PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం 17-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 136 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు

### స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ



పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

## 18న ఖమ్మం జిల్లాలో సిఎం పర్యటన

### సిపిఐ మహాసభలకు రేవంత్ హాజరు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తున్న సీపీఐ జాతీయ మహాసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. అదేరోజు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో రూ.25 కోట్లతో నూతనంగా నిర్మించిన మద్దులపల్లి మార్కెట్ యార్డ్, రూ.25 కోట్లతో నిర్మించిన నర్సింగ్ కళాశాల ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అదేవిధంగా రూ.108 కోట్లతో నిర్మించబోయే జేఎన్‌టీయూ భవన నిర్మాణానికి వర్చువల్‌గా సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించే అవకాశం ఉంది. అందులో భాగంగా మద్దులపల్లి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని సీపీ సునీల్‌దత్, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ పిల్లి.రాంప్రసాద్, మార్కెట్ చైర్మన్ హరినాదబాబులు పరిశీలించారు.

## తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

- రిజిస్ట్రేషన్ రుసుము ..తీగ లాగితే..కదులుతున్న డొంక...!
- తహసీల్దారులు/సంయుక్త సబ్ రిజిస్ట్రార్ల పత్రాపై అనుమానాలు
- కూపీ లాగుతున్న అధికారులు



ధరణి పోర్టల్ ప్రారంభం నుంచి ఎన్ని లావాదేవీల్లో ఇలాంటి పొరపాట్లు జరిగి ఉంటాయనే దానిపై ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.
రూ.వందల కోట్ల విలువైన భూముల రిజిస్ట్రేషన్ల సమయంలో మాత్రం రుసుం మొత్తంలో నామమాత్రంగా 1శాతం చెల్లించినా లావాదేవీలు పూర్తయ్యాయి. పేజి 2లో ▶

## ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి
భారీగా తరలిచ్చిన తెలుగు రాష్ట్రాల వీక్షకులు
ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు
ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర నేతల రాకతో హడావిడి



2లో

## అర్థరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

- రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన
- అరెస్టులను ఖండించిన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు.

పేజి 2లో ▶



## ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలి: పవన్ కల్యాణ్

సంప్రదాయాల పండుగ: సంక్రాంతి అంటేనే భోగిమంటలు, గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలు, రంగురంగుల ముగ్గులు మరియు పిండి వంటల సమాహారమని ఆయన గుర్తుచేశారు.
ప్రశాంతత: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో శాంతి, సామరస్యం వెల్లివిరుస్తున్నాయని, ప్రశాంతత ఉన్న చోట రోజూ పండుగేనని పవన్ పేర్కొన్నారు.
సౌభాగ్యం: మకర సంక్రాంతి పుణ్యకాలం ప్రతి ఇంట్లో సర్వైశ్వర్యాలను, సౌభాగ్యాన్ని నింపాలని ఆయన ఆకాంక్షంచారు.

- పండుగ శుభాకాంక్షలు: తెలుగు ప్రజలందరికీ పవన్ కల్యాణ్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.
- సంప్రదాయాల కలయిక: భోగి మంటలు, గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలు, రంగవల్లులు మరియు పిండివంటలతో పల్లెలు కళకళలాడుతున్నాయని కొనియాడారు.
- రాష్ట్రంలో ప్రశాంతత: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో శాంతి, సామరస్యం వెల్లివిరుస్తున్నాయని.. ప్రశాంతత ఉన్న చోట రోజూ పండుగేనని పేర్కొన్నారు.
- సౌభాగ్యం: సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే ఈ పుణ్యకాలంలో ప్రతి ఇల్లూ సౌభాగ్యం మరియు సర్వైశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షంచారు.

అమరావతి: తెలుగు రాష్ట్రాల్లోని పల్లెలు సంక్రాంతి శోభతో కళకళలాడుతున్నాయని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ పండుగ అనగానే మన మదిలో మెదిలేది భోగిమంటలు, గంగిరెద్దులు, రంగవల్లులు, హరిదాసు కీర్తనలు, సంప్రదాయ పందేలు, కొత్తదుస్తులు, పిండి వంటలేనని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఏపీ అంతటా ప్రశాంతత వెల్లివిరుస్తోందన్న సంగతిని వేరే ప్రస్తావించవలసిన అవసరం లేనేలేదన్నారు. "శాంతి, సామరస్యం ఉన్నచోట రోజూ పండుగే. ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ సంక్రాంతితో ప్రతి ఇల్లూ సౌభాగ్యంతో విలసిల్లాలని కోరుకుంటున్నాను. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణ పుణ్యాన్ని ప్రసాదించే ఈ పండుగ తెలుగువారందరికీ సర్వైశ్వర్యం ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నాను" అని పవన్ పేర్కొన్నారు. పేజి 2లో ▶

## తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు?: సీపీ సజ్జనార్



- మహిళా అధికారిపై విమర్శలు: ఎలాంటి ఆధారాలు లేకుండా ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమని, ఇది మహిళా అధికారుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీస్తుందని సీపీ పేర్కొన్నారు.
- మీడియా ప్రతినిధుల అరెస్ట్: విచారణకు సహకరించకుండా కొందరు మీడియా ప్రతినిధులు పరారవుతున్నారని, ఒకరు బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నించగా అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.
- అసహకారం: విచారణకు వస్తానని చెప్పి ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకోవడం వంటి చర్యల వల్లే అరెస్టులు చేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.

## మాజీ మంత్రి తలసానిపై ఎస్ఆర్ నగర్ పీఎస్‌లో కేసు నమోదు



2లో

## సుక్మా జిల్లాలో 29 మంది మావోయిస్టులు లొంగుబాటు



## గురువాయుర్ నుండి శబరిమలకు బయలుదేరే అయ్యప్ప స్వాముల



మేకార్తి దినపత్రిక, జనవరి 16 ప్రతినిధి

1. భక్తి ప్రయాణం:
"గురువాయురప్పని ఆశీస్సులతో... మణికంఠుని దర్శనానికి! గురువాయుర్ నుండి శబరి గిరికి మా ప్రయాణం ప్రారంభం.స్వామియే శరణం అయ్యప్ప!"2. కృష్ణుడి నుండి కేశవుని పుత్రుడి దాకా:"నల్లనయ్య చెంతన దీవెనలు పొంది... విల్లాలి వీరుని సన్నిధికి వేడుకగా! శబరి యాత్రలో అడుగడుగునా ఆ స్వామి రక్షణ ఉండాలని కోరుకుంటూ...అందరికీ శబరిమల యాత్ర శుభాకాంక్షలు!"

# సంపాదకీయం

## బెంగాల్‌లో బిజేపీ గెలవగలదా

పాత ఏడాది చివరి ఘడియల్లోనూ కొత్త ఏడాది ఆగమిస్తున్న వేళ చాలా మంది రాజకీయనాయకులు తమ కుటుంబసభ్యులతో ఉల్లాసంగా గడపాలని భావిస్తారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా భిన్నమైన వ్యక్తి. ఆయన తరహాయే వేరు. డిసెంబర్ 31న ఆయన పశ్చిమబెంగాల్‌లో ఉన్నారు. మరో రెండు నెలల్లో రానున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలకు తమ పార్టీ నేతలను ఆయన సమాయత్తం చేశారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల కౌన్సిలర్లు, పార్టీలో కీలక పదవుల్లో ఉన్నవారితో ఆయన సమాలోచనలు జరిపారు. అసెంబ్లీ నియోజకవర్గాల మ్యాప్ లను ప్రదర్శించి, 294 స్థానాలకు గాను 162 స్థానాల్లో పార్టీ గెలిచే అవకాశాలున్నాయని, 49 స్థానాల్లో హోరాహోరీ పోరాడవలసి ఉంటుందని, 83 స్థానాల్లో బలహీనంగా ఉన్నామని వెల్లడించారు. పోలింగ్ బూత్‌ల వారీ వివరాలు, జిల్లా నివేదికలు, గత ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతం ఆధారంగా సమీక్షలు నిర్వహించారు. రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా విభజించి, ఏఏ జోన్లలో ఏ స్థాయిలో ప్రచారం నిర్వహించాలో సూచించారు. కేంద్ర హోం మంత్రి పర్యటనతో ఈ జనవరి 17, 18 తేదీల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పశ్చిమబెంగాల్ పర్యటనకు రంగం సిద్ధమయింది. రెండు రోజులు సుడిగాలి పర్యటన జరిపే మోదీ జనవరి 18న హౌరాలో భారీ ర్యాలీనుద్దేశించి ప్రసంగించనున్నారు.

బిహార్ ఎన్నికల తర్వాత మోదీ, అమిత్ షా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న ఎన్నికలు పశ్చిమబెంగాల్‌వే, సందేహం లేదు. ప్రతి ఎన్నికనూ జీవన్మరణ సమస్యగా తీసుకునే ఈ నేతలు బెంగాల్‌లో ఈసారి సర్వశక్తులు ఒడ్డేందుకు సిద్ధపడుతున్నారు. బెంగాల్ ఎన్నికలు సాధారణమైనవి కావని వారికి తెలుసు. తమిళనాడు, కేరళలో బలం పుంజుకోవడం, అస్సాం, పుదుచ్చేరిలో ఉన్న ప్రభుత్వాలను కాపాడుకోవడం కంటే పశ్చిమబెంగాల్‌లో అధికారాన్ని తృణమూల్ కాంగ్రెస్ నుంచి హస్తగతం చేసుకోవడమే చాలా చాలా ముఖ్యం. గత 14 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న మమతా బెనర్జీని గద్దెదించడమే ధ్యేయంగా బీజేపీ పావులు కదుపుతోంది. అక్కడ వామపక్షలకు కానీ, కాంగ్రెస్‌కు కానీ కాషాయ పార్టీ ధాటిని సమర్థంగా ఎదుర్కొనే శక్తి లేదు. ఒక్క మమతా బెనర్జీని దెబ్బతీస్తే బెంగాల్‌లో తమకు తిరుగులేదని బీజేపీ నేతలు భావిస్తున్నారు. గత 14 ఏళ్లలో బెంగాల్‌లో స్త్రీలపై జరిగిన అత్యాచారాలు, అవినీతి, ఇతర అక్రమాల చిట్టా విప్పడం, ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకోవడం, పెద్ద ఎత్తున బంగ్లాదేశ్ చొరబాటుదారులను అనుమతించి ఓటర్ల జాబితాలో చేర్పించారని ఆరోపించడం... ఇత్యాది ఆయుధాలు బీజేపీ వద్ద ఎన్నో ఉన్నాయి. సరిపోతాయా? బెంగాల్‌లో మమతా బెనర్జీ అనే బెబ్బులిని బంధించేందుకు ఇవేవీ సరిపోవని మోదీ, షాకు తెలియనిది కాదు.

మోదీ వర్సెస్ దీదీగా సాగుతున్న ఈ ఎన్నికలు ప్రధానంగా బీజేపీ, దాని వ్యతిరేక శక్తుల మధ్య జరుగుతున్నాయి. మోదీ--షా ఆకర్షణ పూర్తిగా పనిచేయని రాష్ట్రాల్లో బెంగాల్ ప్రధానమైనది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మూడు దశాబ్దాలు కాంగ్రెస్‌ను, ఆ తర్వాత దాదాపు మూడున్నర దశాబ్దాలు వామపక్షలను ఆదరించిన బెంగాల్ ప్రజలు, తృణమూల్ కాంగ్రెస్‌ను ఆదరించారే కాని బీజేపీని దరి చేర్చుకునేందుకు అంత ఉత్సుకత ప్రదర్శించలేదు. నిజానికి పశ్చిమబెంగాల్‌లో వామపక్షల ధాటిని ఎదుర్కొని ఎర్రసేనతో ఉగ్రంగా తలపడి, అనేక హింసాత్మక దాడులను ఎదుర్కొన్న మమతా బెనర్జీని కాంగ్రెస్ దరిచేర్చుకోలేకపోయింది. ఆమె పార్టీని మిత్రపక్షంగా బీజేపీ కాపాడుకోలేకపోయింది. పీవీ నరసింహారావు ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న మమతా బెనర్జీ 1997లోనే స్వంత పార్టీని ఏర్పాటు చేశారు. వాజపేయి ప్రభుత్వంలో రైల్వే మంత్రిగా రైల్వే బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఆ తర్వాత మన్మోహన్ ప్రభుత్వంలోనూ రైల్వే మంత్రిగా ఉన్నారు. తొలుత లోక్ సభ ఎన్నికల్లో, తర్వాత స్థానిక ఎన్నికల్లో వామపక్షలను ఊడ్చివేసిన మమత 2011 అసెంబ్లీ ఎన్నికల్లో 34 ఏళ్లుగా ఉన్న లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని గద్దెదించి చరిత్ర సృష్టించారు. సాదాసీదా ముతక చీర, స్లిప్పర్లు ధరించి ప్రజల మధ్య సామాన్యురాలిగా సంచరించే మమతా బెనర్జీని గద్దెదించేందుకు బీజేపీ ఇవాళ సామ, దాన, భేద దండోపాయాలను ప్రయోగిస్తోంది.

2014లో కేంద్రంలో నరేంద్రమోదీ హిందూ హృదయ సమ్రాట్‌గా అడుగు పెట్టిన తర్వాతే పశ్చిమబెంగాల్‌లో ప్రవేశించేందుకు బీజేపీ సాహసంతో అడుగులు ముందుకు వేసింది. వామపక్షల, కాంగ్రెస్ ఓటు బ్యాంకు క్రమంగా పడిపోవడం, తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేకత పెరుగుతుండడం ఇందుకు తోడ్పడుతోంది. బెంగాల్‌లో ముస్లింలు 30 శాతం పైగా ఉండడం, బీజేపీ కేంద్రీకృత ఎన్నికల యంత్రాంగం వ్యూహాత్మకంగా మమతా బెనర్జీని హిందూ వ్యతిరేకశక్తిగా చిత్రించడం, స్థానిక నాయకులను ప్రోత్సహించడం వల్ల ఆ పార్టీ కొంత బలం పుంజుకుంది. గత పదేళ్లలో ఇతర రాష్ట్రాల్లో పొందిన వ్యాప్తితో పోలిస్తే బెంగాల్‌లో బీజేపీ వ్యాప్తి తక్కువే. తనకు ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ పుంజుకుంటోందని తెలిసిన తృణమూల్ భారీ ఎత్తున సంక్షమ పథకాలను, నగదు బదిలీని చేపట్టింది. బెంగాలీ ఉప జాతీయ వాదాన్ని రెచ్చగొట్టి బీజేపీని స్థానిక సంస్కృతిని వ్యతిరేకించే పార్టీగా చిత్రించింది. రవీంద్రుడు వంటి సాంస్కృతిక చిహ్నాలను ఉపయోగించుకుని హిందూ జాతీయవాదం స్థానిక అస్తిత్వానికి వ్యతిరేకమనే భావన కల్పించేందుకు ప్రయత్నించింది. అదే సమయంలో బీజేపీ మతతత్వానికి తాను వ్యతిరేకమంటూ దాదాపు 30 శాతం ఉన్న ముస్లిం ఓట్లను సంఘటితం చేసుకోగలిగింది. గ్రామీణ ప్రాంతాల్లో బలమైన కేడర్‌ను నిర్మించుకుని బీజేపీ చొచ్చుకు రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు చేస్తోంది.

అయినప్పటికీ బెంగాల్‌లో బీజేపీ క్రమంగా విస్తరిస్తోంది. బెంగాల్‌లో ఆరెస్సెస్ శాఖలూ విస్తరిస్తున్నాయి. అక్కడి హిందూ సాంస్కృతిక వారసత్వాలను ఉపయోగించుకుని, రామకృష్ణ మిషన్ వంటి స్థానిక సంస్థలతో సంబంధాలు పెట్టుకుని బీజేపీ బలోపేతం అవుతోంది. నిజానికి బీజేపీ పూర్వరూపమైన భారతీయ జనసంఘ్ సంస్థాపకుడు, అంతకు ముందు హిందూ మహాసభ ప్రధాన నేతల్లో ఒకరైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బెంగాలీ నాయకుడు అయినప్పటికీ పశ్చిమబెంగాల్‌లో బీజేపీ నిలదొక్కుకోవడం అంత సులభం కావడం లేదు. వామపక్షలు బలంగా ఉండడం వల్ల, రామజన్మభూమి ఉద్యమం తర్వాత కూడా బెంగాల్‌లో హిందూత్వ భావోద్వేగాలను రేకెత్తించలేకపోయిన బీజేపీకి వామపక్షలు, కాంగ్రెస్ బలహీనమైన తర్వాతే మరింత బలపడేందుకు అవకాశాలు ఏర్పడ్డాయి. వివేకానందుడు, సుభాష్ చంద్రబోస్, బంకించంద్ర ఛటర్జీ వంటి సాంస్కృతిక మూర్తుల పేర్లను ప్రస్తావించడం, వందేమాతరంను స్వంతం చేసుకునే ప్రయత్నం చేయడం, మమతను ముస్లింల అనుకూల, హిందూత్వ వ్యతిరేకశక్తిగా చిత్రించడం వంటి ప్రచారాన్ని బీజేపీ ఉధృతం చేస్తూ వస్తోంది. దీనివల్ల 2019, 2014 లోక్‌సభ ఎన్నికల్లోనూ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో సగటున 40 శాతం ఓట్లను బీజేపీ సాధించుకోగలిగింది.

బెంగాల్‌లో బీజేపీ విజయం సాధించగలదా? ఆ రాష్ట్ర జనాభాలో 70 శాతంగా ఉన్న హిందువుల్లో 60 శాతం మందికి పైగా తమ వైపు మొగ్గు చూపితేనే బీజేపీ అక్కడ జయపతాక ఎగురవేయగలదు. బీజేపీ హిందూత్వ సిద్ధాంతానికీ, హిందూ మతంలోని వైవిధ్యానికీ మధ్య సాగుతున్న సమరం ఇది. ప్రతి ఒక్కరూ కాళీమాతను పూజించే ఈ ప్రాంతంలో హిందూత్వ ఆధారంగానే పోరాడడం, మమతా బెనర్జీకి వ్యతిరేకంగా హిందువులను సమీకరించడం సాధ్యం కాకపోవచ్చు. స్వయంగా కాళీ భక్తురాలైన మమతా బెనర్జీ గత ఎన్నికల్లో కాళీ మంత్రాలను ఉచ్చరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించింది. ఒవైసీ నేతృత్వంలోని ఎఐఎంఐఎంతో పాటు ఒకటి రెండు చిన్నా చితకా ముస్లిం పార్టీలు ఉన్నప్పటికీ, ముస్లిం ఓట్లు చెప్పుకోదగిన విధంగా చీలిపోయే అవకాశాలు తక్కువే.

ఈ నేపథ్యంలో అమిత్ షా బెంగాల్ వెళ్లి వచ్చిన వారం రోజుల్లోనే కోల్‌కతాలోని ఐ--పాక్ కార్యాలయంపై ఈడీ దాడులు జరపడానికి ప్రాధాన్యం ఉన్నది. గెలిచే స్థానాల్లో సర్వశక్తులు ఒడ్డి పోరాడడం, ఉధృతంగా ప్రచారం చేయడం, పోలింగ్ బూత్ స్థాయి వ్యూహరచన చేయడం ఒక ఎత్తు అయితే, ప్రత్యర్థి బలహీనతలపై దెబ్బకొట్టడం మరో ఎత్తు. ఇటువంటి వ్యవహారాల్లో అమిత్ షాది అందెవేసిన చేయి. ఐదేళ్ల క్రితం జరిగిన ఒక బొగ్గు కుంభకోణంలో వచ్చిన డబ్బులు మనీలాండరింగ్ ద్వారా ఐపాక్ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్‌కు చేరాయన్న అనుమానంతో ఈడీ అధికారులు ఆయన కార్యాలయాలపై దాడులు చేశారు. ఈ దాడుల పేరుతో తమ ఎన్నికల వ్యూహానికి సంబంధించిన డాక్యుమెంట్లు బీజేపీ స్వాధీనపరుచుకుంటుందన్న అనుమానంతో మమతా బెనర్జీ మందీ మార్బలంతో, పోలీసు బలగాలతో ఐ--పాక్ కార్యాలయానికి వెళ్లారు. ఈడీ అధికారుల నుంచి ఫైళ్లను, ఎలక్ట్రానిక్ ఆధారాలను లాక్కున్నారు.

## మాజీ మంత్రి తలసానిపై ఎస్ఆర్ నగర్ పీఎస్‌లో కేసు నమోదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే, భారత రాష్ట్ర సమితి నేత తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇటీవల సికింద్రాబాద్‌లో జరిగిన ఓ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి తలసాని చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత రవికిరణ్ దేవులపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఆర్ నగర్ పోలీసులు తెలిపారు.

## సుక్మా జిల్లాలో 29 మంది మావోయిస్టులు లొంగుబాటు

మొదటి పేజీ తరువాయి

చర్ల: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట బుధవారం 29 మంది కీలక మావోయిస్టులు లొంగిపోయారు. గోగుండాలో ఎఫ్ఓబీ (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) ఏర్పాటు తర్వాత మావోయిస్టు కార్యకలాపాలు చాలా వరకు అదుపులోకి వచ్చాయని ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన వారంతా దర్భ, కేరళ పాల్ ఏరియా కమిటీలో చురుగ్గా వ్యవహరించిన వారేనన్నారు. తాజా పరిస్థితులు గమనించి మావోయిస్టులు హింసా మార్గాన్ని వీడి లొంగిపోతే మంచిదన్నారు.

## భోగి వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు కుటుంబం

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా ఎద్దుల బండిని బెలూన్లతో అందంగా అలంకరించారు. ఈ ఎద్దుల బండిపై వారు వారంతా అటుఇటు తిరిగారు. దేవాన్ష్‌తోపాటు శ్రీభరత్ దంపతుల చిన్నారులు సైతం ఈ సందర్భంగా గ్రామంలోని పిల్లలందరికీ చేతులు ఊపుతూ ఎద్దుల బండిలో తిరిగారు. అనంతరం ఈ ఎడ్ల బండి దిగి.. స్థానికంగా ఉన్న చిన్నపిల్లకు వీరు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక పిల్లల్లో ఆనందం వెల్లువిరిసింది. తన స్వగ్రామం నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రి నారా లోకేశ్ స్వగ్రామానికి చేరుకున్న సంగతి తెలిసిందే. నాలుగు రోజులపాటు వీరు స్వగ్రామంలోనే ఉండి.. సంక్రాంతి సంబరాలు జరుపుకోనున్నారు. మంగళవారం ఉదయం స్వగ్రామంలో ఏర్పాటు చేసిన.. ముగ్గుల పోటీలను సీఎం సతీమణి నారా భువనేశ్వరితోపాటు నారా బ్రాహ్మణి పరిశీలించారు. లాగే చిన్నారులకు ఆటల పోటీలు.. మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్ట ÷ట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భారీగా బాలురు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. అలాగే గ్రామస్తుల నుంచి అర్జీలను సీఎంతోపాటు ఆయన తనయుడు, మంత్రి నారా లోకేశ్ స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారికి తండ్రి తనయులు భరోసా ఇచ్చారు. ఇక మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. నాలుగు రోజులపాటు ఈ సంబరాల్లో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి అమరావతికి చేరుకోనున్నారు.

## అర్థరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

మొదటి పేజీ తరువాయి

రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమీ నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు.జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

## జర్నలిస్టులపైనే సిట్ ఎందుకు

మొదటి పేజీ తరువాయి

జర్నలిస్టుల అరెస్టుపై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు మెతుకు ఆనంద్ మండిపడ్డారు. జర్నలిస్టులను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మెతుకు ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ వార్త చానల్‌లో వచ్చిన కథనం నేపథ్యంలో చానళ్లు, డిజిటల్ మీడియా హ్యాండిళ్లపై దర్యాప్తు కోసం రేవంత్ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడంపై విమర్శలు గుప్పించారు. ఈ వ్యవహారంలో సీరియల్స్‌లో మాదిరి 8 మంది పోలీసులతో సిట్ ఏర్పాటు చేశారని ధ్వజమెత్తారు.

ఎప్పుడో రేవంత్ రెడ్డిపై పోస్టు పెట్టిన కావలి వెంకటేశ్‌పైనా సిట్ వేశారని మెతుకు ఆనంద్ తెలిపారు.

కొడంగల్ మద్దూరుకు చెందిన వ్యక్తిని కూడా సిట్‌లో ఇరికించారని పేర్కొన్నారు. అసలు సిట్ అనే దానికి ఏమైనా విలువ ఉందా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్ భాషలో సిట్ అంటే కూర్చోవాలి.. స్టాండ్ అంటే నిలబడాలేమో అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ అనుచరులు మా వాళ్లను బెదిరించారని తెలిపారు. దీనిపై ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని పేర్కొన్నారు. కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ అవాస్తవాలు ప్రచారం చేస్తే సిట్ వేశారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కూడా అర్ధరాత్రి బుల్లెట్ మీద పోతున్నాడని మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారని గుర్తుచేశారు. కోమటిరెడ్డి వ్యాఖ్యలపై సిట్ వేయరా అని ప్రశ్నించారు. ఆ రోజు ప్రెస్‌మీట్‌లో కోమటిరెడ్డికి ఏడుపొక్కటే తక్కువైందని అన్నారు. ఇంత విషమిచ్చి చంపండని కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని గుర్తుచేశారు. మరి ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న వారిపై సిట్ వేయరా అని నిలదీశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంటి ముందు కాంట్రాక్టర్లు ధర్నా చేశారని మెతుకు ఆనంద్ గుర్తుచేశారు. బిల్లులు చెల్లించేందుకు కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారని తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా కమిషన్లపై ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. దానిపై కదా సిట్ వేయాల్సింది అని అన్నారు. తుపాకీ పెట్టి బెదిరించి రూ.300 కోట్లు అడిగారని మంత్రి కొండా సురేఖ కూతురు చెప్పారు.. దానిపై కదా సిట్ వేయాల్సిందని అన్నారు. ములుగు జిల్లాలో మంత్రి ఇసుక దందా చేస్తున్నట్లు పత్రికల్లో వచ్చిందని తెలిపారు. దానిపై రేవంత్ రెడ్డి ఎందుకు సిట్ వేయలేదని ప్రశ్నించారు. వికారాబాద్‌లో ఎవరిని కదిలించినా కమిషన్లే అని విమర్శించారు. పోలీసుల దగ్గర మామూళ్లు, ట్రాన్స్‌ఫర్లకు కమిషన్లు అడుగుతున్నారని తెలిపారు. మోమిన్‌పేటలో రెండేళ్లలో ముగ్గురు సీఐలు మారారని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

మొదటి పేజీ తరువాయి

సాఫ్ట్‌వేర్‌లో లోపాలు ఉంటే... దస్త్రాలను ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన తహసీల్దారులు/సంయుక్త సబ్ రిజిస్ట్రార్లు మిన్నకున్నారు. 2020లో ప్రైవేటు సంస్థ ద్వారా ప్రారంభమైన ధరణి నుంచి ప్రస్తుత భూభారతి వరకు... అనేక సాంకేతిక లోపాలు కనిపించడం గమనార్హం. జనగామలో వెలుగుచూసిన సాగు భూముల రిజిస్ట్రేషన్ ఈ-చలానా చెల్లింపుల్లో మోసం వ్యవహారంలో రోజురోజుకు అనేక కొత్త విషయాలు బహిర్గతం అవుతున్నాయి. ఏసిబి ఎస్పీ సింధుశర్మ నేతృత్వంలోని హైలెవెల్ కమిటీ ఈ వ్యవహారంపై అన్వేషణ ప్రారంభించింది. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయించిన ప్రకారం... భూమి మార్కెట్(బుక్ వాల్యూ) విలువలో 7.5 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీ, మ్యుటేషన్‌కు ఎకరాకు రూ.2,500, పాస్ పుస్తకానికి రూ.350, హరితపన్నుగా రూ.50... ప్రతి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సందర్భంగా చెల్లించాలి. మార్కెట్ విలువ ఆన్‌లైన్‌లో ముందుగానే నిర్ధారించి ఉంటుంది. సర్వే నంబరును ఆన్‌లైన్‌లో నమోదు చేయగానే ఎంత చెల్లించాలనేది కంప్యూటర్ తెరపైన కనిపిస్తుంది. చెల్లింపుల్లో ఏ ఒక్క రూపాయి తక్కువైనా ఆ రిజిస్ట్రేషన్ ఆటోమేటిక్‌గా తిరస్కారానికి గురవుతుంది. కానీ, 4,800 లావాదేవీల్లో 1శాతం రుసుం మాత్రమే చెల్లించినా ఎక్కడా రిజిస్ట్రేషన్ రిజెక్ట్ అవలేదు. ధరణి/భూభారతి పోర్టల్‌లో ఉన్న బలహీన సాంకేతికత అక్రమ లావాదేవీలకు ఆస్కారం కల్పించిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ధరణిని ప్రైవేటు సంస్థ నిర్వహించగా, ఇప్పుడు భూభారతి ఎన్ఐసీ చేతిలో ఉంది. ధరణి నుంచి భూభారతిగా మారిన తర్వాత కొనసాగిన లోపాలు, ప్రస్తుతం వెలుగు చూసిన ఈ-చలాన్ల సొమ్ము దారిమళ్లింపునకు అనుమతిచ్చిన సాఫ్ట్‌వేర్ బలహీనతలపై రెవెన్యూ శాఖ దృష్టి సారించింది. సీఎమ్మార్వో ప్రాజెక్టు డైరెక్టర్ మంద మకరందు వీటిపై ఎన్ఐసీ నిపుణులతో చర్చిస్తున్నట్లు సమాచారం. సాగు భూముల రిజిస్ట్రేషన్లకు అత్తెసరు ఛార్జీలు చెల్లించినా వాటిని ఆమోదించి డీడ్స్‌పై సంతకాలు చేసిన తహసీల్దార్ల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆన్‌లైన్ సెంటర్‌లో చలానా చెల్లించి నిర్దిష్ట తేదీన తహసీల్దారు-సంయుక్త సబ్ రిజిస్ట్రార్ వద్దకు భూముల క్రయ, విక్రయదారులు, నలుగురు సాక్షులు కూడా వస్తారు. పాసుపుస్తకాలను, ఫొటోలను, సెల్ నంబర్లను పరిశీలించుకోవడం, రికార్డుల్లో ఉన్న వ్యక్తి, హాజరైన యజమాని ఒక్కరేనా అనేది తేల్చుకోవడం తహసీల్దారు బాధ్యత. దీంతోపాటు రిజిస్ట్రేషన్ ఛార్జీలను ప్రభుత్వ నిబంధనల మేరకే చెల్లించారా అనేది కూడా తప్పనిసరిగా పరిశీలించడమనేది మరో ముఖ్యమైన విధి. ఈ విషయంలో ధరణి ఆపరేటర్ ముఖ్య సహాయకుడిగా పనిచేయాలి. కీలక బాధ్యతల విషయంలో తహసీల్దార్లు, ఆపరేటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తీవ్ర అంశంగా రెవెన్యూ శాఖ భావిస్తోంది.

## ఏపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు

మొదటి పేజీ తరువాయి

:తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా మొదలయ్యాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారీ కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు.

కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

## తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు?: సీపీ సజ్జనార్

మొదటి పేజీ తరువాయి



హైదరాబాద్: ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహారంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల అరెస్టుపై సీపీ స్పందించారు. "మీడియా ప్రతినిధులు విచారణకు సహకరించాలి. నిందితులు ఎక్కడున్నా పట్టుకొస్తాం. ఓ టీవీ ఛానెల్ సీఈవో ఎక్కడ ఉన్నారు? పిలిస్తే.. విచారణకు రావాలి కదా. రిపోర్టర్లు ఎందుకు పారిపోతున్నారు. అప్పటికప్పుడు ఫ్లైట్ టికెట్లు బుక్ చేసుకుని బ్యాంకాక్ పారిపోయేందుకు ప్రయత్నిస్తేనే అదుపులోకి తీసుకున్నాం. మరో రిపోర్టర్ విచారణకు వస్తానని చెప్పి సెల్ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకున్నారు. అందుకే వారిని అరెస్ట్ చేసి విచారిస్తున్నాం.

త్వరలోనే అన్ని వివరాలు వెల్లడిస్తాం అంతా చట్ట ప్రకారమే చేస్తాం. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. ప్రజా జీవితంలో విమర్శలు సహజం. విమర్శలు సహేతుకంగా ఉండాలి. ఎలాంటి ఆధారాలు లేకుండా మహిళా అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేయడం క్రూరత్వమే. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తున్నారు. మహిళా అధికారులపై అసత్య కథనాలు ప్రసారమైతే వాళ్లు సమాజంలో ఎలా పనిచేయగలుగుతారు. మహిళా అధికారులను కించపరుస్తూ వార్తలు ఎలా రాస్తారు. అందరూ ఆత్మ విమర్శ చేసుకోవాలి.సీఎంపై అవమానకర వార్తలు వేయడంతో మరో కేసు నమోదైంది. ఈ రెండు కేసులకు సంబంధించి సిట్ విచారణ జరుపుతోంది"అని సీపీ తెలిపారు.

# భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధి

- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, పర్యవేక్షణతో నిధులు
- వేములవాడ లో రాజన్న ఆలయ విస్తరణ, మేడారంలో సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం - మంత్రి సీతక్క
- భీమేశ్వర ఆలయంలో పూజలు, కోడె మొక్కు చెల్లింపు

మేకార్తి దినపత్రిక జనవరి 16 వేములవాడ,

భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధి, విస్తరణ పనులను సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేయిస్తుందని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, గ్రామీణ నీటి పారుదల, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రి సీతక్క శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి సీతక్క ఆలయానికి రాగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గీతే పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు, అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా కోడె మొక్కు చెల్లించుకొని, భీమేశ్వర స్వామి వారికి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. గాయత్రి మాతను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి స్వామి వారి ప్రసాదం అందజేసి, వేదోక్త ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అత్యంత భక్తుల రద్దీ ఉండే ఆలయాల అభివృద్ధి, విస్తరణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివరించారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ పనుల విషయమై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్ సీఎం దృష్టికి తీసుకెళ్లగా, సీఎం, మంత్రులు హాజరై ఆలయ విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. రూ. 150 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. భక్తులకు మెరుగైన వసతులు, దర్శన భాగ్యం త్వరలోనే అందుబాటులోకి రానున్నదని తెలిపారు. అలాగే మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర గద్దెల పునర్నిర్మాణం, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. ఆదివాసి పూజారులు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా గద్దెల పునర్నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులు వందల ఏండ్ల పాటు నిలిచిపోయేలా.. రెండు వందల కోట్ల రూపాయలకు పైగా మంజూరు చేసి.. రానున్న తరాలకు చరిత్ర తెలిసేలా పనులు సీఎం రేవంత్ రెడ్డి చేయించారని వివరించారు. ఈ నెల 18వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు మేడారం రానున్నారని, అక్కడే కేబినెట్ సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ నెల 19వ తేదీన మేడారం జాతర పనులను సీఎం, మంత్రులు ప్రారంభిస్తారని వెల్లడించారు. మేడారం జాతరకు ముందు రాజన్న ఆలయాన్ని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని, అందులో భాగంగానే తాను ఇక్కడికి వచ్చానని వివరించారు. మేడారం జాతరకు అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు స్వాగతం పలికామని, భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తల్లులను దర్శించుకోవాలని కోరారు.

రూ.150 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ..

రూ. 150 కోట్ల నిధులతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులకు ప్రజా ప్రభుత్వంలోని సీఎం



రేవంత్ రెడ్డి నేతృత్వంలో శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న భక్తులకు వేగంగా స్వామి వారి దర్శనం, మెరుగైన వసతులు కల్పించేలా పనులు సాగుతున్నాయని వివరించారు. ఈ ప్రాంతంపై ప్రత్యేక ఆసక్తి, చొరవతోనే సీఎం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. మేడారంలో కూడా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. మేడారంలో మొక్కులు చెల్లించుకునే ముందు వేములవాడ కు రావడం ఆనవాయితీగా వస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వంలో ఆలయాల నిర్మాణం, విస్తరణ పనులు వేగంగా పూర్తి అవుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, ఏ ఎస్పీ రుత్విక్ సాయి, వేములవాడ ఆర్డీఓ రాధాభాయ్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సర్పంచ్‌లకు శిక్షణ.. ఒక్కొక్కరికి రూ.5,000 ఖర్చు!

మేకార్తి దినపత్రిక,




జూన్ 16 2026కొత్త సర్పంచ్‌లకు శిక్షణ.. ఒక్కొక్కరికి రూ.5,000 ఖర్చు!

తెలంగాణ : రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఈ నెల 19 నుంచి వచ్చే నెల 21 వరకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి జిల్లాలోని సర్పంచులను ఐదు బృందాలుగా విభజించి 5 రోజుల పాటు ఆయా జిల్లాల్లో తరగతులు నిర్వహిస్తారు. వారికి బస, భోజనం, శిక్షణా ఖర్చుల కోసం ఒక్కొక్కరికి రూ.5,000 వరకు వెచ్చిస్తారు. ఈ మేరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది.

# మంత్రి కి బహుమతి అందజేసిన కాంగ్రెస్ నాయకులు.

మేకార్తి దినపత్రిక జనవరి 16

సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



కొమురవెల్లి మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి చేర్యాల స్రోల్ పెయింట్ ఇచ్చిన జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు, కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహారెడ్డి , కొమురెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఈవో వెంకటేశ్వర్లు, సిద్దిపేట మాజీ మార్కెట్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ ,కొమురవెల్లి పాలకవర్గం చేర్యాల పద్మశాలి పట్టణ పద్మశాలి సంఘం ఉపఅధ్యక్షులు తడకపల్లి చందు , దేవస్థాన డైరెక్టర్లు వెలగల శ్రీనివాస్ ,బొచ్చు ఎల్లయ్య, ముస్త్రాల దామోదర్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

- ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

మేకార్తి దినపత్రిక జనవరి 16

సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో సిద్ధిపేట మూడవ ఠాణా లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. పాపయ్య (2164) విధి నిర్వహణలో గుండెపోటు రాగా , చికిత్స పొందుతూ హాస్పిటల్లో కన్నుమూశారు. కరీంనగర్‌లో ఆయన భౌతికకాయానికి ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించడం జరిగింది. ఈ విషాద సమయంలో పోలీస్ యంత్రాంగం పాపయ్య కుటుంబానికి అండగా నిలిచింది. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో పోలీస్ అధికారులు త్రీటౌన్ సీఐ విద్యాసాగర్, ఆర్ఎస్ఐ నిరంజన్, ఎస్ఐ మల్లేశం గౌడ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీహరి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొని నివాళులర్పించారు. పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్.., ఐపిఎస్ ఆదేశాల మేరకు, మృతుని కుటుంబానికి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయంగా రూ. 30,000 నగదును అధికారుల ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడు పాపయ్యకు భార్య శైలజ, ఇద్దరు కుమార్తెలు శ్రావణి, శివాని మరియు కుమారుడు సాయి ప్రణీత్ ఉన్నారు. ఒక నిబద్ధత కలిగిన అధికారిని కోల్పోవడం పోలీస్ శాఖకు తీరని లోటని అధికారులు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఇస్రో శాస్త్రవేత్త ను సన్మానించిన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్

మేకార్తి దినపత్రిక జనవరి 16 గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభరావుపేట మండల కేంద్రానికి చెందిన చొక్కయ్య గారి శ్రీనివాస్- శివరంజని గార్ల కుమారుడు చొక్కయ్య గారి సాయిచరణచారి ని గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి మల్లుగారి పద్మ నర్సాగౌడ్ గారు సన్మానించారు. ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు సాయి చరణ్ ను అభినందించారు.. సాయి చరణ్ తండ్రి శ్రీనివాస్ ఆర్టీసీలో సామాన్య ఉద్యోగి.. వారి తల్లి శివరంజని గృహిణిగా ఉన్నారు.. స్వయంకృషితో కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్న అతనిని అందరూ అభినందించారు.

# టీ. డి. ఏ క్యాలెండర్ ను ఆవిష్కరించిన. మాజీ మంత్రి యం.ఎల్. ఏ .హరీష్ రావు

మేకార్తి దినపత్రిక జనవరి 16 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



గురువారం తెలంగాణ డయాగ్నస్టిక్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను మన యొక్క మాజీ మంత్రివర్యులు ప్రస్తుత శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు గారి చేతుల మీదుగా ఆవిష్కరించబడినది ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పారు హుస్సేన్ . మరియు మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరు రాజనర్స్ . చిప్ప ప్రభాకర్ మాజీ కౌన్సిలర్ . రాష్ట్ర జిల్లా నాయకులు పల్లెర్ల చిరంజీవిలు శనిగరం తిరుపతి మధు ముజామిల్ బిక్షపతి బట్టు సత్యనారాయణ మల్లేశం రావుపుద్దీన్పిపీర్ అమేద్ నవీన్ సాయి కృష్ణ ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు

# గజసింగవరం సర్పంచ్ కు సన్మానం

మేకార్తి దినపత్రిక జనవరి 16 గంభీరావుపేట మండల రిపోర్టర్



రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సేవా సంక్షేమ సంగం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసుకున్న కార్యక్రమం లో భాగంగా గజసింగవరం సర్పంచి ఉమ్మారెడ్డి విమలను జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణ రెడ్డి, పాలక వర్గ సభ్యులు కలసి సన్మానించారు.

# ఇలా తయారయ్యారేంటి

మేకార్తి దినపత్రిక, జనవరి ప్రతినిధి



బెంగళూరులో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న 31ఏళ్ల యువతి కె.ఆర్ పురం రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డుపై నడుస్తూ వెళ్తుంటే ఆమె డ్రెస్సింగ్ చూసి.. కొంతమంది కామెంట్ చేశారు అక్కడే డ్యూటీలో ఉన్న మహిళా హోంగార్డ్ లక్ష్మీనరసమ్మ ఆ అబ్బాయిలను బెదిరించి పంపించేసింది తర్వాత.. "రోడ్డుపైకి వచ్చినప్పుడు నిండుగా బట్టలేసుకుంటే ఈ పరిస్థితి రాదు కదమ్మా" అని యువతికి సలహా ఇచ్చింది అంతే.. ఆ యువతికి కోపం తన్నుకొచ్చి హోంగార్డును రోడ్డుపైనే జుట్టుపట్టుకొని రక్తమొచ్చేలా కొట్టింది స్థానికులు వచ్చి ఆపారు హోంగార్డు ఫిర్యాదుతో యువతిని పోలీసులు అరెస్టు చేయగా.. కోర్టు ఆమెను జ్యూడిషియల్ కస్టడీకి పంపింది అమ్మ బట్టలు సరిగా వేసుకోమని చెప్పడం కూడా చాలా పెద్ద నేరం అయ్యింది ఇప్పుడు పోయేకాలం దాపురించి ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి బ్రహ్మం గారు చెప్పిన నట్లుగానే జరుగుతుంది..

# ఈడీ వర్సెస్ మమతా బెనర్జీ.. సుప్రీంకోర్టులో వాదోపవాదాలు

మేకార్తి దినపత్రిక, జనవరి ప్రతినిధి



ఈడీ తరఫున సొలిసిటర్ తుషార్ మెహతా.. మమతా బెనర్జీ తరఫున అభిషేక్ సింఘ్వీ, కపిల్ సిబాల్ వాదనలు తమ అధికారుల ఫోన్లు, కీలక డాక్యుమెంట్స్‌ని మమతా బెనర్జీ సహా పోలీసులు లాక్కున్నారన్న తుషార్ మెహతా అసలు ఐ-ప్యాక్ ఆఫీస్‌కి వెళ్లాల్సిన అవసరం ఏంటని.. సీసీటీవీ ఫుటేజ్‌ని పోలీసులు ధ్వంసం చేశారని వాదనలు మరోవైపు.. సోదాలు చేసేందుకు రెండేళ్ల ఎందుకు ఎదురుచూశారని ప్రశ్నించిన మమతా తరఫు న్యాయవాదులు ఎన్నికల ముందే తనిఖీలు చేయాల్సిన అవసరం ఏంటి? ఇంత హడావుడి ఎందుకు అంటూ నిలదీసిన లాయర్లు ఇరు వర్గాల వారి వాదనలు విన్న తర్వాత.. ఈ కేసుని పూర్తిగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్న సుప్రీంకోర్టు

# రాష్ట్ర ధూప దీప నైవేద్య అధ్యక్షుని పై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదు

- జిల్లా అధ్యక్షుడు పార్థసారథి శర్మ

మేకార్తి దినపత్రిక జనవరి 16 గంభీరావుపేట మండల రిపోర్టర్



గంభీరావుపేట మండల కేంద్రంలోని శుక్రవారం రామాలయంలో జరిగిన సమావేశంలో గంభీరావుపేట మండల ధూప దీప నైవేద్య అర్చక జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ, మండల ఉపాధ్యక్షుడు మురళి చారి పాల్గొని. పలు అర్చకులు మాట్లాడుతూ,దౌలతాబాద్ వాసుదేవ శర్మ పై వ్యాఖ్యలు చేసిన నిట్టూరి సతీష్ శర్మ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, రాష్ట్ర అధ్యక్షునిపై ఇష్టానుసారం మాట్లాడడం సరికాదని ముందు తను నిర్వహిస్తున్న దేవాలయాలను సక్రమంగా నిర్వహిస్తూ అర్చకులతో సమైక్యంగా ఉండాలని లేని పక్షంలో తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షుడు పై చేసిన ఆరోపణలు మీ వద్ద ఆధారాలు ఉంటే నిరూపించుకోవాలని లేని పక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి విద్యాసాగర్, వేణులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణలో కొత్త సర్పంచ్‌లకు ఈ నెల 19 నుంచి ట్రైనింగ్

మేకార్తి దినపత్రిక, జనవరి హైదరాబాద్




తెలంగాణలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ నెల 19 నుంచి సర్పంచ్‌లకు అధికారికంగా ట్రైనింగ్ ప్రారంభించనున్నట్లు సమాచారం. జిల్లా కేంద్రాల్లో ఐదు రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామ పాలన, పంచాయతీ రాజ్ చట్టంపై సర్పంచ్‌లకు సమగ్ర అవగాహన కల్పించడమే లక్ష్యంగా ట్రైనింగ్‌ను రూపొందించారు. ప్రతి బ్యాచ్‌లో 100 మంది సర్పంచ్‌లు ఉండేలా విభజించి, మొత్తం ఐదు విడతలుగా శిక్షణ ఇవ్వనున్నారు. పంచాయతీ పాలన వ్యవస్థ, గ్రామ పంచాయతీల అధికారాలు, సర్పంచ్‌ల బాధ్యతలు, విధులు వంటి అంశాలతో పాటు మొత్తం 24 ముఖ్య విషయాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలుస్తోంది. ఈ శిక్షణ ద్వారా గ్రామ పాలన మరింత సమర్థవంతంగా అమలు కావడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించనున్నారని అధికారులు భావిస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు

మేకార్తి దినపత్రిక, జనవరి హైదరాబాద్



తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను ఖరారు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 121 మున్సిపాలిటీలతో పాటు 10 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి స్థానాల కేటాయింపులను ప్రకటించింది. 121 మున్సిపాలిటీల్లో జనరల్‌కు 30, జనరల్ మహిళలకు 31, బీసీ జనరల్‌కు 19, బీసీ మహిళలకు 19, ఎస్సీ జనరల్‌కు 9, ఎస్సీ మహిళలకు 8, ఎస్టీ జనరల్‌కు 3, ఎస్టీ మహిళలకు 2 స్థానాలను కేటాయించింది. అలాగే 10 మున్సిపల్ కార్పొరేషన్లలో జనరల్‌కు 1, జనరల్ మహిళలకు 4, బీసీ జనరల్‌కు 2, బీసీ మహిళలకు 1, ఎస్సీకి 1, ఎస్టీకి 1 స్థానం కేటాయించింది. రిజర్వేషన్లు ఖరారుకావడంతో రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ వేగం పుంజుకుంది. ఈ నెల 17వ తేదీలోపు ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# మైనార్టీ స్మశాన వాటికకు భూమిపూజ

**- ఎంపీ నిధుల కింద రూ.10 లక్షలు మంజూరరు**
**- ఈ కార్యక్రమానికిఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, నారాయణ గాడు ఎమ్మెల్యేఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు**

- సంగారెడ్డి జిల్లా/ నమస్తే ఇందుర్/ జనవరి 14/ అందరూ నియోజవర్గం రిపోర్టర్ నాగరాజు

నారాయణఖేడ్ పట్టణంలోని ముస్లిం మైనార్టీ స్మశాన వాటిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణ పరిధిలోని ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న మైనార్టీ స్మశాన వాటికకు ఎంపీ, ఎమ్మెల్యేలు కలిసి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ, ఎంపీ నిధుల కింద మైనార్టీ స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మైనార్టీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసిందని, ఈ నిధులను స్థానిక అభివృద్ధి పనులకు వినియోగించుకోవచ్చన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో మైనార్టీలకు సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. స్మశాన వాటిక వద్ద బోర్‌వెల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. మైనార్టీ షాదీఖాన నిర్మాణానికి రూ.50 లక్షల ప్రతిపాదన పంపించామని తెలిపారు.



మున్సిపాలిటీలో మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, పట్టణంలో లింక్ రోడ్ల ఏర్పాటుతో పాటు రోడ్ల అభివృద్ధి జరుగుతోందన్నారు.పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు అమృత్ 2.0 పథకం ద్వారా రూ.12 కోట్లు మంజూరు కాగా, అదనంగా రూ.2 కోట్లతో బోర్లు వేయడం ద్వారా నీటి సమస్యను తగ్గించామని తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి పెండింగ్‌లో ఉన్న నూతన కనెక్షన్లు ఇచ్చామని, నాలుగు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, 200 విద్యుత్ స్తంభాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఖేడ్‌లో సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డుల్లో కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, దారం శంకర్, మాజీ కౌన్సిలర్లు వివేకానంద, హన్మాండ్లు, మైనార్టీ నాయకులు రషీద్, తహేర్ అలీ, మైనోద్దీన్ ఖురేషి, సుబుర్, బారి, వాజీద్, అజీమ్, గౌస్ చిస్తీ, యునుస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మైనార్టీ సంఘాల నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో స్థానికులు హాజరయ్యారు.

# ముస్తాబాద్ అయ్యప్ప సన్నిధానంలో కనువిందు చేసిన మకర జ్యోతి దర్శనం

మేకార్తి దినపత్రిక. జనవరి ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయం భక్తి పారవశ్యంతో పులకించిపోయింది. శ్రీ శ్రీ శ్రీ శాంతి స్వరూపులు రాజు గురు స్వామి ఆధ్వర్యంలో మకర సంక్రాంతి పురస్కరించుకుని ఆలయ సన్నిధానంలో మకర జ్యోతి దర్శన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో మకర జ్యోతి దర్శనం శబరిమలలో వెలిగే మకర జ్యోతిని స్మరించుకుంటూ, ఇక్కడ ఏర్పాటు చేసిన జ్యోతిని దర్శించుకోవడానికి మాలధారణ స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా "స్వామియే శరణం అయ్యప్ప" అనే నామస్మరణతో మారుమోగింది. ఈ సందర్భంగా రాజు గురు స్వామి మాట్లాడుతూ, అయ్యప్ప అనుగ్రహం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.శబరిమలకు పయనమైన స్వాములు మకర జ్యోతి దర్శనం అనంతరం, మాల ధరించిన అయ్యప్ప స్వాములు శబరిమల యాత్రకు బయలుదేరారు. ఇరుముడి కట్టుకుని, అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకోవడానికి సిద్ధమైన స్వాములకు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఘనంగా వీడ్కోలు పలికారు.

**ముఖ్యాంశాలు:**
- పర్యవేక్షణ: రాజు గురు స్వామి.
- వేదిక: ముస్తాబాద్ అయ్యప్ప ఆలయ సన్నిధానం.
- సందర్భం: మకర జ్యోతి దర్శనం మరియు శబరిమల యాత్ర ప్రారంభం.

# మైనార్టీ స్మశాన వాటికకు భూమిపూజ

**- ఎంపీ నిధుల కింద రూ.10 లక్షలు మంజూరు**
**- ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి**

జహీరాబాద్ ప్రతినిధి నమస్తే ఇందూర్ జనవరి 14 అఖిల్ రిపోర్టర్ ఆర్సి ఇంచార్జ్

నారాయణఖేడ్ పట్టణంలోని ముస్లిం మైనార్టీ స్మశాన వాటిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణ పరిధిలోని ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయనున్న మైనార్టీ స్మశాన వాటికకు ఎంపీ, ఎమ్మెల్యేలు కలిసి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ, ఎంపీ నిధుల కింద మైనార్టీ స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. మైనార్టీల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.15 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేసిందని, ఈ నిధులను స్థానిక అభివృద్ధి పనులకు వినియోగించుకోవచ్చన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో మైనార్టీలకు సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. స్మశాన వాటిక వద్ద బోర్‌వెల్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. మైనార్టీ షాదీఖాన నిర్మాణానికి రూ.50 లక్షల ప్రతిపాదన పంపించామని తెలిపారు. మున్సిపాలిటీలో మురికి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు



కొనసాగుతున్నాయని, పట్టణంలో లింక్ రోడ్ల ఏర్పాటుతో పాటు రోడ్ల అభివృద్ధి జరుగుతోందన్నారు.పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు అమృత్ 2.0 పథకం ద్వారా రూ.12 కోట్లు మంజూరు కాగా, అదనంగా రూ.2 కోట్లతో బోర్లు వేయడం ద్వారా నీటి సమస్యను తగ్గించామని తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి పెండింగ్‌లో ఉన్న నూతన కనెక్షన్లు ఇచ్చామని, నాలుగు నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, 200 విద్యుత్ స్తంభాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఖేడ్‌లో సోలార్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డుల్లో కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి శ్రీనివాస్, మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షెట్కార్, దారం శంకర్, మాజీ కౌన్సిలర్లు వివేకానంద, హన్మాండ్లు, మైనార్టీ నాయకులు రషీద్, తహేర్ అలీ, మైనోద్దీన్ ఖురేషి, సుబుర్, బారి, వాజీద్, అజీమ్, గౌస్ చిస్తీ, యునుస్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మైనార్టీ సంఘాల నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో స్థానికులు హాజరయ్యారు.

## ప్రజలకు హెచ్చరిక :

# 5,000 వచ్చాయంటూ వస్తున్న ఫేక్ లింకులు జాగ్రత్త.

మేకార్తి దినపత్రిక జనవరి 16 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.

మొదట ఇది నకిలీ అనుకున్నాను కానీ నిజంగా నాకు ?5,000 వచ్చాయి, మీరు కూడా ట్రై చేయండి"అంటూ కొన్ని లింకులు వాట్సాప్, ఫేస్‌బుక్‌లో వైరల్ అవుతున్నాయి.ఇది పూర్తిగా అనుమానాస్పదమైన స్కామ్ (మోసం) లింక్ అయ్యే అవకాశం చాలా ఎక్కువగా ఉంది. ఈ లింక్ ఎందుకు ప్రమాదకరం. లింక్ చివరలో డొమైన్ ఉంది. నమ్మదగిన బ్యాంకులు, ప్రభుత్వ సంస్థలు ఇలాంటి లింకులు ఉపయోగించవు లింక్ ఓపెన్ చేయగానే వివరాలు అడిగే అవకాశం ఉంది. మొబైల్ నెంబర్, బ్యాంక్ డీటెయిల్స్ తీసుకుని ఖాతా ఖాళీ చేసే ప్రమాదం ఉంది. ఇలాంటి లింక్‌లతో వచ్చే ప్రమాదాలు. బ్యాంక్ అకౌంట్ నుంచి డబ్బులు పోవడం మొబైల్ హ్యాక్ కావడం వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం.సైబర్ నేరాలకు గురయ్యే అవకాశం. ప్రజలు తప్పనిసరిగా పాటించాల్సిన సూచనలు డబ్బులు వచ్చాయంటూ వచ్చే లింకులను క్లిక్ చేయవద్దు.తెలియని లింకులకు × పిన్ ఇవ్వకండి అలాంటి మెసేజ్‌లను ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దు సందేహం ఉంటే బ్యాంక్ లేదా సైబర్ క్రైమ్‌కు సమాచారం ఇవ్వండి.
ఇప్పటికే క్లిక్ చేసి ఉంటే? వెంటనే:
బ్యాంక్ పాస్‌వర్డ్ / పిన్ మార్చండి బ్యాంక్ కస్టమర్ కేర్‌కు సమాచారం ఇవ్వండి 1930 కు కాల్ చేయండి ప్రజలకు విజ్ఞప్తి డబ్బు సులభంగా వచ్చేస్తుందని చెప్పే ఆఫర్లను నమ్మవద్దు.

# యువత క్రీడల్లో రాణించాలి

సంగారెడ్డి జిల్లా/అల్లాదుర్గ్ మండలం/నమస్తే ఇందూర్ జనవరి 14. కే యాదయ్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్



అల్లాదుర్గ్ మండల పరిధిలోని వెంకట్రావ్ పేట్ గ్రామములోలిమాజీ సర్పంచ్ శ్రీశేలం గారి జ్ఞపకార్థం సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకట్రావు పేట గ్రామం లో విలేజ్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా లివిచ్చేసిన అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డిగారు
యువత క్రీడల్లో రాణించి అద్భుతమైన ప్రతిభను చూపిస్తే గ్రామానికి మంచి గుర్తింపు లభిస్తుందని అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి అన్నారు వెంకట్రావ్ పేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రిమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ను కొప్పుల శేషారెడ్డి ఘనంగా ప్రారంభించారు ముందుగా క్రీడాకారులకు అభినందనలు తెలిపి టాస్ వేసి తొలి మ్యచిని ప్రారంభించారు అనంతరం బ్యాట్ చేత పట్టి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు ఈ సందర్భంగా శేషారెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడరు క్రీడలు మానసిక ఉల్లాసంతొ పాటు శారీరకధృఢత్వ ని క్రమశిక్షణనీ పెంచుతాయని పేర్కొన్నారు గెలుపు ఓటముల కంటే క్రీడ స్ఫూర్తితో ఆడటం ముఖ్యమని యువతకు సూచించారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలకిషన్ సాయిబాబా విట్టల్ క్రీడాకారులు నాయకులు తదితరులు పాలుగోన్నారు

# మునిసిపల్ ఎన్నికలకు పోలింగ్ స్టేషన్స్ సిద్ధం

సంగారెడ్డి జిల్లా/నమస్తే ఇందూర్/జనవరి 14. కే యాదయ్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్



త్వరలో జరగబోయే మునిసిపల్ ఎన్నికలకు పోలింగ్ స్టేషన్స్ సిద్ధం చేసినట్టు మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.
సంగారెడ్డి పట్టణం లో మొత్తం 38ఖుతీస లకు గాను 121 పోలింగ్ స్టేషన్ లు సిద్ధం చేసినట్టు తెలిపారు.
ఇందుకు గాను జిల్లా కలెక్టర్ ఆమోదం లభించినట్లు తెలియజేసారు. మంగళవారం రోజు అన్ని పోలింగ్ స్టేషన్స్ సందర్శించి ఏర్పాట్లు గురించి సంబంధిత అధికారులను అదేశించారు అన్ని రాజకీయ పార్టీ ల తో సమావేశం ఏర్పాటు చేసి డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్స్ వివరాలు తెలిపారు సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 38 వార్డ్ లకు సంబంధించిన పోలింగ్ స్టేషన్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడుదల చేసిన పోలింగ్ స్టేషన్లు మున్సిపల్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంలో అలాగే జిల్లా కలెక్టరేట్ లో ప్రజల పరిశీలనకు అందు బాటులో ఉంచినట్లు తెలిపారు.

# జాగ్రత్తే భద్రత. అవగాహనే రక్షణ.

**- కాంగ్రెస్ పార్టీ తోనే పేదల న్యాయం**
**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధిస్తాం**
**- కాంగ్రెస్ పార్టీ లో చేరిన పలువురు బిఆర్ఎస్ నాయకులూ**
**- పార్టీ కండువా వేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి నాగరాజ్ యాదవ్**

మేకర్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జి



రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో జెడ్పీటీసీ ,ఎంపిటిసి లు మెజారిటీ సీట్లు సాధిస్తామని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన పలువు బిఆర్ఎస్ పార్టీ నాయకులూ మీసం నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ చేరారు .వారికీ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు .అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి , సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని ప్రజలోకి తీసుకెళ్లాలని కోరారు.సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ నాయకత్వంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని ప్రజలోకి తీసుకెళ్లే విధంగా ఇంటింటికి వెళ్లే విధంగా పార్టీని బలోపేతం చేసేవిధంగా పనిచేస్తామన్నారు .ఈ సందర్భంగా పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులూ .బబ్బూరు కనకయ్య ఏయేసు ,మన్నే రాములు ,కొలను చెంద్రయ్య ,బబ్బూరు రవి ,యాదగిరి ,మినయ్యా ,జంగాపల్లి మల్లేశం ,జంగపల్లి బుమాయ్య ,రాజయ్య ,దుర్గయ్య,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల మల్లేశం ,గుండు వెంకట్ ,బర్ల స్వామి,ఒగ్గు కిసాన్ ,జేరిపోతూ బాబు ,సాయి, తదితరులు పాల్గొన్నారు

# రేగోడు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గ సన్మానం కార్యక్రమం

**- రేగుడు మండల కేంద్రం లో రేగోడు గ్రామంలో బ్రహ్మంగారి గుడి వద్ద విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం**

సంగారెడ్డి జిల్లా/ నమస్తే ఇందుర్/ జనవరి 14/ అందరూ నియోజవర్గం రిపోర్టర్

ఈరోజు రేగోడు గ్రామంలో రేగోడు విశ్వబ్రాహ్మణులు సంఘం అధ్యక్షుడు ఆంజనేయ చారి మరియు ప్రధాన కార్యదర్శి రమేష్ రేగోడు గ్రామ నూతన పాలకవర్గానికి వారి సంఘం తరఫున సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రేగోడు గ్రామ సర్పంచ్ పర్వీన్ సుల్తానా చోటు భాయ్ మాట్లాడుతూ నన్ను ఆదరించి రేగోడు సర్పంచిగా గెలుపుకు సహకరించిన విశ్వబ్రాహ్మణ సంఘానికి తనవంతుగా సహాయం ఎప్పుడూ ఉంటుందని మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులతో రేగోడు గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని చెప్పడం జరిగిందిసంగమేశ్వర్ తండా సర్పంచ్ పీరియా నాయక్ మరియు రేగోడు గ్రామ యువ నాయకుడు డైనమిక్ లీడర్ చక్రపాణి గారు రేగోడు మండల పిఆర్టియు అధ్యక్షుడు అంజిబాబు సార్ వర్డ్ మెంబెర్స్ పూర్ణచందర్ మున్నూరు హనుమంతు గొల్ల భాస్కర్ మోచి మోహన్, రమేష్ ,సంఘీ యాదయ్య మచికూరి రమేష్ బోయిన దత్తు ,నీరుడి అమృతి, సాల్మన్ రాచోటి నాగరాజ్ మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్టిదుర్గయ్య ,కుమ్మరి ప్రభాకర్, దుద్దాల శివకుమార్ వెన్నెల రాజు ,వడెపల్లి శివకుమార్,మెడికల్ దశరథ్, లతీఫ్ మతిన్ సిహెచ్ విజయభాస్కర్, అక్బ,ర్ అవుసలి శంకర్ ,మెతుకు దత్తుచారి బ్రహ్మచారి, కుమ్మరి



యాదయ్య గొంగులూరు నర్సింలు, రాయపల్లి రమేష్, మరియు గ్రామ ప్రజలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# బిఆర్ఎస్ లో భారీ చేరికలు..

**- గజ్వేల్ ఇంచార్జి ప్రతాపరెడ్డి సమక్షంలో బిజెపి నుండి బిఆర్ఎస్ లోకి చేరిక**

**(నమస్తే ఇందూర్) మెదక్ ప్రతినిధి జనవరి 14:**
తూప్రాన్ పట్టణానికి చెందిన బిజెపి నాయకులు అధ్యక్షుడు సతీష్ చారి మరియు అన్వేష్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది బిజెపి యువకులు పెద్ద ఎత్తున గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేయడం జరిగింది. వారికి గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపిన వంటేరు ప్రతాప్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారి పేర్లు అన్వేష్ రెడ్డి, వినోద్ కుమార్, రమేష్ యాదవ్, సతీష్ యాదవ్, సంతోష్ పొన్నాల, కృష్ణ, బొగ్గుల సత్యనారాయణ నల్ల శ్రీను, తప్పు నరేష్, తప్పు నాగరాజు, శ్రీకాంత్, బొడ్ల రాజు, నల్ల రాజు, రాములు, బాబు, హరీష్, భాను, బాలేష్, స్వర్గం రాజు, నరేష్, సాయి దుర్గ, పాపారావు, నర్సింలు, శ్రీను, ఆంజనేయులు, యాదగిరి, సత్యం, అడవి సత్యనారాయణ, కే రాజు, చింతల అజయ్ లు బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. తూప్రాన్ పట్టణం నుండి పెద్ద ఎత్తున బిజెపి నుండి యువకులు చేరడాన్ని స్వాగతించారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధికి ఆకర్షితులై చాలామంది ఈరోజు బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారు. తూప్రాన్ మున్సిపాలిటీ లో దాదాపు 200 కోట్ల రూపాయల అభివృద్ధితో కేసీఆర్ తూప్రాన్ మున్సిపాలిటీ యొక్క రూపురేఖలను మార్చారన్నారు, కాంగ్రెస్ 2 సంవత్సరాల ప్రభుత్వంలో తూప్రాన్ గజ్వేల్ మున్సిపాలిటీలో రోడ్లకు పడిన గుంతలను కూడా పూడ్చలేని పరిస్థితిలో ఉందని ఎద్దేవా చేశారు. బిజెపి నుండి గెలిచిన ఎంపీ రఘునందన్ రావు గజ్వేల్ నియోజకవర్గం ఇచ్చిన నిధులు గుండు సున్నాశీ అని ఎద్దేవా చేశారు. బిజెపి ఎంపీ రఘునందన్ రావు కేవలం మాటలకే పరిమితమని, పార్లమెంట్ ప్రజలకు అందుబాటులో ఉండని వ్యక్తి రఘునందన్ రావు అని అందుకే బిజెపి నుండి చాలామంది బిఆర్ఎస్ లోకి



వస్తున్నారని తెలిపారు. బిజెపి ఎంపీ కి మాటలు తప్ప చేతలు అభివృద్ధి చేయడం చేతకాదాని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్న గజ్వేల్ నియోజకవర్గం లో అభివృద్ధి శూన్యమని తెలిపారు.కెసిఆర్ బిఆర్ఎస్ గజ్వేల్ మున్సిపాలిటీలో మరియు తూప్రాన్ మున్సిపాలిటీలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమం జరిగిందని, కెసిఆర్ టిఆర్ఎస్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని యువకులు పెద్ద ఎత్తున బిఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. గజ్వేల్ తూప్రాన్ మున్సిపాలిటీలలో గులాబీ జెండా తోనే మున్సిపాలిటీల అభివృద్ధి సంక్షేమమని తెలిపారు రాబోయే ఎన్నికలలో తూప్రాన్ మున్సిపాలిటీలలో గులాబీ జెండా ఎగురుతుందని తెలిపారు ప్రజలు కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాల విధానాల వలన నలుగుతున్నారని, అభివృద్ధి సంక్షేమం అందక ప్రజలు, రైతులు సతమతమవుతున్నారని వ్యాపారస్తులు తమ వ్యాపారాలు దివాలా తీస్తున్నాయని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాల విధానాల వలన నీ వర్గాల ప్రజలు విసుగు చెందారని తెలిపారు. మున్సిపాలిటీలోని ప్రతి యువకుడు మహిళలు ప్రజలు ఆలోచించి అభివృద్ధి సంక్షేమం చేసిన వారికి ఓటు వేయాలని తెలిపారు. అబద్ధాలు , ఆసత్యాలు చెప్పే వారికి ,కులమతాల మధ్యల చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందే వారికి ఓట్లు వేయవద్దని ప్రజలను కోరారు.మరోసారి మోసం చేయడానికి అబద్ధాలు చెప్పడానికి బిజెపి కాంగ్రెస్ నాయకులు ఓట్ల బిచ్చగాళ్ల మాదిరిగా వస్తారని వారికి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పాలని గజ్వేల్ తూప్రాన్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా జెడ్పి చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఖాజా విరాసత్ అలీ,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి మాజీ కౌన్సిలర్ దుర్గాప్రసాద్,సీనియర్ నాయకులు పూదరి యాదగిరి గౌడ్,పాల రమేష్ గౌడ్, అహ్మద్, తదితరులున్నారు

# భీమేశ్వర స్వామి ఆలయానికి రాష్ట్ర మంత్రి సీతక్క పర్యటన

మేకార్తి దినపత్రిక, జనవరి ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) సందర్శించారుద.మంత్రి వేములవాడలోని శ్రీ భీమేశ్వర వసతి గృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వేములవాడ ఏ ఎస్ పి రుత్విక్ సాయి, ఆలయ ఈవో రమాదేవి, వేములవాడ ఆర్డీవో రాధాబాయి కలిసి మంత్రి కి మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేశారు.మంత్రి రేపు ఉదయం శ్రీ భీమేశ్వర స్వామి వారి దర్శనం చేయనున్నారు. వారి వెంట వేములవాడ సీఐ వీరప్రసాద్ , ఆలయ ఏఈఓ జి. అశోక్ కుమార్ ఉన్నారు.

# బండ మల్లన్న జాతర మహోత్సవంలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి .

మేకార్తి దినపత్రిక జనవరి 16.అక్బర్ పేట్ భూంపల్లి రిపోర్టర్.బాస బాలకిషన్.



అక్బర్‌పేట.భూంపల్లి మండలం వీర రెడ్డిపల్లి గ్రామంలో నిర్వహించిన బండ మల్లన్న జాతర మహోత్సవ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, మల్లన్న స్వామి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అచ్చంపేటలో నాగుపాము పట్టివేత

**- స్నేక్ క్యాచర్ సుమన్ సేవలకు ప్రశంసలు**



**నమస్తే ఇందూర్,అచ్చంపేట అర్.సి ఇంచార్జీ పి.వెంకటేష్**
అచ్చంపేట పట్టణంలోని 10వ వార్డు వెంకటేశ్వర కాలనీలో నరసింహ ఇంట్లోకి నాగుపాము ప్రవేశించడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్నేక్ క్యాచర్ సుమన్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని అత్యంత నైపుణ్యంతో నాగుపామును సురక్షితంగా పట్టుకున్నారు.
అనంతరం పామును అటవీ ప్రాంతానికి తరలించి విడిచిపెట్టారు.
సుమన్ ఒకవైపు జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ ఉద్యోగం నిర్వహిస్తూ, మరోవైపు స్వచ్ఛందంగా ప్రజలను పాము కాటు ప్రమాదాల నుంచి రక్షిస్తూ సేవలందిస్తున్నారు. సమయానికి ఆయన చేసిన చర్య వల్ల పెద్ద ప్రమాదం తప్పిందని కాలనీవాసులు తెలిపారు.ప్రభుత్వ బాధ్యతలతో పాటు సమాజ సేవను సమర్థంగా నిర్వహిస్తున్న సుమన్‌ను స్థానికులు అభినందిస్తూ, ఆయన సేవలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

# అభివృద్ధి బాటలో తుమ్మన్‌పేట గ్రామపంచాయతీ

**- యువ సర్పంచ్‌కు గ్రామ ప్రజల మన్ననలు**


**నమస్తే ఇందూర్, ఉప్పునుంతల మండల రీపోర్టర్ పి.హాస్మంతు**




శ్రీశైలం హైవేపై తుమ్మన్‌పేట గేట్ నుంచి ఉప్పర్‌పల్లి గేట్ వరకు రోడ్డుపైకి విస్తరించిన కంప చెట్లు వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలిగించేవి. ఈ సమస్యను గుర్తించిన తుమ్మన్‌పేట గ్రామ సర్పంచ్ పుట్ట సురేష్ గారు వెంటనే స్పందించి, తన ఆధ్వర్యంలో వార్డ్ మెంబర్లు, గ్రామ యువకుల సహకారంతో కంప చెట్లను పూర్తిస్థాయిలో తొలగించారు. ఇదే కాకుండా, గత పది రోజుల క్రితం తుమ్మన్‌పేట గేట్ నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారిలో ఏర్పడిన గుంతలను పూడ్చి రహదారిని సురక్షితంగా మారుస్తూ ప్రజలకు ఉపశమనం కలిగించారు. అలాగే రహదారికి అడ్డుగా ఉన్న ప్రమాదకరమైన చెట్లను కూడా తొలగింపజేసి, గ్రామ అభివృద్ధికి మరింత దోహదం చేశారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సంక్షేమమే మార్గదర్శకంగా పని చేస్తున్న సర్పంచ్ పుట్ట సురేష్ గారి నాయకత్వం యువ సర్పంచులకు ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు కొనియాడుతున్నారు. తుమ్మన్‌పేట గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నదానికి ఇది స్పష్టమైన ఉదాహరణగా నిలిచింది.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ పరామర్శ .

మేకార్తి దినపత్రిక జనవరి 16
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సంగారెడ్డి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు , జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ సిద్ధంరెడ్డి నారాయణ్ రెడ్డి హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకొని స్వయంగా వెళ్లి పరామర్శించారు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ సందర్బంగా వారి ఆరోగ్య పరిస్థితి పై డాక్టర్స్ ను , వారి కుమారుడు జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉజ్వల్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. నారాయణ రెడ్డి త్వరగా కోలుకోవాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు.

# ఐశ్వర్య అందోల్ నియోజవర్గ ప్రజలకు కార్యకర్తలకు ప్రజాప్రతినిధులకు కనుమ శుభాకాంక్షలు

**- సకల బోగాలతో విరాజిల్లే బోగీ..!**
**- సమస్త సంపదలను సమకూ ర్చే**

**సంగారెడ్డి జిల్లా / నమస్తే ఇందు / జనవరి 14/ అందోల్ నియోజకవర్గం రిపోర్టర్ నాగరాజు**
ఐశ్వర్య సంక్రాంతి..! కనుమరుగైన జ్ఞాపకాల మమతల పూదోట కనుమ..! ఇల్లిల్లు రంగవల్లులై ముంగిట ఇంద్రధనస్సు విలసిల్లేలా..! సకుటుంబ సమేతంగా సంబరాలు జరిపేలా..! చిన్నాపెద్దా తేడాలేకుండా గాలి పటాలు ఎగిరేసేలా..! పసుపు కుంకుమలతో, ప్రతిగడప తోరణాలు కట్టేలా..! సిరిసంపదలతో తులతూగుతూ అడుబిడ్డల కాళ్ళ గజ్జెలు గల్లు గల్లుమని ధ్వనించేలా..! పాడి పంటలతో సరికొత్త వంటకాలతో గృహలక్ష్మీ గుమగుమ లాడేలా..! సంక్రాంతి పండగ అందరికి శుభాలు కలిగించేలా..! మీ ఇంటి దేవతలు మీ కుటుంబాన్ని ఆశీర్వదించేలా..! ఈ సంక్రాంతి పండగ, అందరి హృదయాలలో మంచిని,మమతలను, సంప్రదాయాలను,సుఖ సంతోషాలను, సకల అష్టశ్వర్యాలు కలిగి, అహిమకరుడు మకర రాశిలో అడుగుపెడుతున్న వేళ, ఉత్తరాయణం ప్రారంభమయ్యే వేళ, సకల ప్రాణులకు సంతోషం కలిగే వేళ, ప్రతి ఒక్కరికి సకల శుభాలు కలిగించే సంక్రాంతి పండుగ భోగి భోగాలతో విలసిల్లాలని దేవున్నీ ప్రార్థిస్తున్నాను. పేరు పేరునా ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు.సిలారపు దామోదర రాజనర్సింహ గారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు.




# జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు కనుమ శుభాకాంక్షలు..

**- వాజీద్ నగర్ సర్పంచ్ రామ్ గోపాల్ రెడ్డి..**

**(నమస్తే ఇందూర్) జుక్కల్ ఆర్సీ జనవరి 14:**



కామారెడ్డి జిల్లా మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా జుక్కల్ నియోజకవర్గ ప్రజల కు బిచ్కుంద మరియు వాజీద్ నగర్ గ్రామ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.సంక్రాంతి పండుగ విశిష్టతను అయన వివరించారు. 'మనవైన అచ్చ తెలుగు సంస్కృతీ సంప్రదాయాలకు, సొంత గ్రామాలమీద మమకారానికి.. రైతులకు, వ్యవసాయానికి మనమంతా ఇచ్చే గౌరవానికి, తెలుగువారికంటూ ప్రత్యేకమైన కళలకు సంక్రాంతి పండుగ ప్రతీక' అని అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.సంక్రాంతి పండుగను అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రతి ఇంటా భోగభాగ్యాలు కలగాలని, పాడి పంటలు అభివృద్ధి, ఆయురారోగ్యాలతో అందరూ వర్ధిల్లాలని ఆకాంక్షించారు. భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను అందరూ కుటుంబ సభ్యులు, బందుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా.జరుపుకోవాలన్నారు.పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఆకునూరు గ్రామ సభలో సమస్యలపై తీర్మానం.

మేకార్తి దినపత్రిక జనవరి 16
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.




చేర్యాలమండలం ఆకునూరు గ్రామంలో నెలకొన్న సమస్యలపై శుక్రవారం సర్పంచ్ కొమ్ము రవి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో పలు సమస్యలపై తీర్మానం చేశారు. వార్డుల వారిగా సమస్యలను వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు గ్రామసభ దృష్టికి తీసుకురావడంతో పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, వీధిలైట్లు, త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ షెట్టర్లు వేలం పాట నిర్వహిస్తామని, రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే దారిని వెడల్పు చేయాలని సభ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. తదితర సమస్యలపై గ్రామసభలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొయ్యడ సందీప్, ఉప సర్పంచ్ కదారి పల్లవి, వార్డు సభ్యులు నూనె శేఖర్, అందే లక్ష్మి, సూర అనిత, జూపల్లి కార్తీక్ రెడ్డి, తాటికొండ శేఖర్ యాదవ్, ఎండి.హైమద్, భూమని భాస్కర్, గణపురం బాల నరసమ్మ, సుంచు హేమ, మంతపురి భాగ్య, గ్రామ పెద్దలు పందిళ్ళ నర్సయ్య, వెలుగల రఘువీర్, అందే అశోక్, గడిపే బాల నరసయ్య, ముచ్చాల శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కనుమ పండగ పర్వదినాన గగన్ పహాడ్ లోని సత్యం శివం సుందరం గోశాలలో.

**గోశాల చైర్మన్ మొక్కలు నాటిన గోశాల మేనేజర్ అవిజిత్ మరియు గో సేవకులు.**

మేకార్తి దినపత్రిక జనవరి 16
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



గోశాల మేనేజర్ అవిజిత్ మాట్లాడుతూ సంక్రాతి కనుమ పండగ రోజు గోశాల ఆవరణలో గో పూజ అనంతరం మొక్కలు నాటే పవిత్ర కార్యక్రమం లో పాల్గొని వేప మొక్కలు పెట్టడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.ఏ పండగలు, పూజలు, పంటలు అయినా ప్రకృతి తో ముడిపడి ఉంటుంది అని గోమాతని పూజించడం సనాతన ధర్మం అని అన్నారు. మానవ మనుగడకు, జంతు జాతికి కూడా మొక్కల అవసరం ఎంతో ఉందని ప్రతీ ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని కోరారు. ఇంతటి గొప్ప కార్యక్రమం మహా యజ్ఞంలా ముందుకు తీసుకెళ్తున్న మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్,గో సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# సదర్మట్ బ్యారేజీని ప్రారంభించిన ముఖ్యమంత్రి

మేకార్తి దినపత్రిక జనవరి 16
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్ గ్రామంలో సదర్మట్ బ్యారేజీని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రారంభించి, యాసంగి పంటకు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , జూపల్లి కృష్ణా రావు , ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి , ఎంపీ జి. నగేష్ తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోతిరెడ్డిపేట సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు

నమస్తే ఇందూర్ కరీంనగర్ జనవరి 14



హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో భోగి--సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ మంతెన సుమలత సురేందర్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ బొల్లవేణి అజయ్, కార్యదర్శి గిన్నారపు లావణ్య, వార్డు సభ్యులు సహకారం అందించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామాభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ,గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు విజయవంతంగా నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. పోతిరెడ్డి పేట గ్రామాన్ని హుజురాబాద్ మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న సర్పంచ్, వార్డు సభ్యులను ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని ఆకాంక్షించారు.అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన కంకణాల అక్షయ, తాటికొండ శ్రావణి, కంకణాల సుమలతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎడ్ల కుమార్, ఎలకపల్లి సాలయ్య, ఎడ్ల ప్రియాంక, సుమన్ దేవు, నూరి లక్ష్మి, బాబు గుజుల శ్రీకాంత్, చింతరాజు కంకణాల కుమారస్వామి, జూపాక కళ్యాణి, వెంకటేశ్వర్లు, చెన్నోజు స్వరూప, రమేష్, సీఏలు తాటికొండ శ్రీలత, వెంకేపల్లి సంధ్య, డింగరి భాస్కరాచార్యులు, మామిడి రమేష్, చొల్లేటి హరికిషన్, జూపాక కృష్ణమూర్తి, కొండబోయిన సారయ్య, తంగళ్ళపల్లి సమ్మయ్య, కొంపెల్లి పాపిరెడ్డి, అయిలీ సంతోష్, కంకణాల సమ్మయ్య, పున్నం రాములు తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కనుమ శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మున్సిపల్ పరిధిలో ఉన్న జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గారి స్వగృహంలో సంక్రాంతి పండుగ సందర్బంగా ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గారు,జీత్తు శెట్కార్, పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్ గారు, మాజీ సర్పంచ్ అప్పారావు శెట్కార్ గారు కలిసి కైట్లను ఆవిష్కరించి ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ గారు మాట్లాడుతూ, చైనా మంజాను వినియోగించకూడదని, ప్రజలు భద్రతను దృష్టిలో ఉంచుకుని సంప్రదాయ పద్ధతుల్లోనే పండుగను జరుపుకోవాలని సూచించారు. అలాగే సంక్రాంతి పండుగ యొక్క విశిష్టత, సాంప్రదాయ విలువలపై వివరించారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గృహజ్యోతి మంజూరు పత్రాలు పంపిణీ చేసిన సర్పంచ్..

(నమస్తే ఇందుర్)మద్నూర్ ప్రతినిధి,జి శ్రీకాంత్ జనవరి 14:



కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలో నూతనంగా మంజూరైన గృహ జ్యోతి" జీరో కరెంట్ బిల్లు మంజూరైన పత్రాలను సర్పంచ్ సుజాత శివారెడ్డి, విద్యుత్ సిబ్బంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.పేదలకు గృహ జ్యోతి పథకం ఒకవరం అని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,లైన్ మ్యాన్ భాస్కర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# రాష్ట్రంలో సంచలనం సృష్టించిన భూ భారతి రిజిస్ట్రేషన్ చాలన్ స్కాం నిందితుల అరెస్టు

- వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్
- ధరణి, భూభారతి రిజిస్ట్రేషన్లలో
- ప్రభుత్వ అదాయానికి గండి కొట్టిన 15 మంది నిందితుల అరెస్టు
- పరారీలో మరో 9 మంది

మేకార్తి దినపత్రిక జనవరి 16
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



రాష్ట్రంలో సంచలం సృష్టించిన జనగామ, యాదాద్రి జిల్లాల్లో ధరణి, భూభారతీ రిజిస్ట్రేషన్లలో 3.90కోట్ల రూపాయల కుంభకోణంలో ప్రభుత్వ అదాయానికి గండి కొట్టిన మొత్తం ముఠాలోని 15 మందిని జనగామ పోలీసులు అరెస్టు చేయగా, మరో తొమ్మిది మంది ప్రస్తుతం పరారీలో వున్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్నవి 63.19 లక్షల నగదు, బ్యాంక్ 1లక్ష రూపాయలు, సుమారు ఒక కోటి రూపాయల విలువైన ఆస్తి పత్రాలు, ఒక కారు, రెండు ల్యాప్ టాప్లు, ఐదు డెస్క్ టాప్ కంప్యూటర్లు, 17 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో: 1.పసునూరి బసవ రాజు, వయసు: 32 సంవత్సరాలు యాదాద్రి జిల్లా. 2. జెల్లా పాండు, వయసు: 46 సంవత్సరాలు, యాదాద్రి జిల్లా.3. మహేశ్వరం గణేష్ కుమార్, వయసు 39 సంవత్సరాలు యాదాద్రి జిల్లా. 4. గజులపాటి శ్రీనాథ్ వయసు: 35 సంవత్సరాలు, జనగామ. 5. యెనగంధుల వెంకటేష్, జనగామ 6.కోదురి శ్రావణ్ వయసు: 35 సంవత్సరాలు, జనగామ. 7. కొలిపాక సతీష్ కుమార్ వయసు: 36 సంవత్సరాలు, కొడకండ్ల (ఎం), జనగామ. 8. తడూరి రంజిత్ కుమార్ వయసు 39 సంవత్సరాలు, నర్మెట్ట, జనగామ. 9. దుంపల కిషన్ రెడ్డి, వయసు: 29 సంవత్సరాలు, ఆత్మకూర్ (ఎం), యాదాద్రి జిల్లా. 10. దశరథ మేఘావత్ వయసు: 28 సంవత్సరాలుతుర్కపల్లి. 11. నారా భాను ప్రసాద్, వయసు: 30 సంవత్సరాలు, యాదగిరిగుట్ట. 12. గొపగాను శ్రీనాథ్, వయసు: 32 సంవత్సరాలు, యాదాద్రి జిల్లా, 13. ఒగ్గు కర్నాకర్, వయసు: 42 సంవత్సరాలు, యాదాద్రి జిల్లా. 14. కమల్ల శివ కుమార్, వయస్సు 33, అమంగల్, నల్లగొండ. 15. అలేటి నాగరాజు, వయస్సు 32, యాదాద్రి జిల్లాకు చెందిన వారిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ కుంభకోణంలో ప్రధాన నిందితులైన పసునూరి బసవరాజు, జెల్లా పాండు ఇరువురు యాదాద్రి-భువనగిరి జిల్లా యాదగిరి గుట్టలో ఆన్లైన్ సర్వీస్ నిర్వహించేవారు. ఇందులో నిందితుల్లో ఒకడైన గణేష్ తనకు తాను ఆన్లైన్ సెంటర్లతో పరిచయం చేసుకోని చెల్లించాల్సన మొత్తాన్ని ఏన్.ఆర్.ఐ ఖాతా పే చేస్తానని చెప్పి రైతుల నుండి మొత్తం డబ్బులను మీ సేవ వ్యక్తుల ద్వారా వసూలు చేయించి అట్టి వసూలు చేసిన డబ్బు నుండి ఆన్లైన్ సర్విస్ వ్యక్తులకు మరియు మద్యవర్తులకు కమిషన్ చోప్పున డబ్బు అందజేస్తూ ఇ చాలాన్ని ప్రధాన నిందితుడుకి పంపిచేవాడు. ఇలా వచ్చిన చలాన్లను బసవరాజు అట్టి ధరణీ/భూభారతీ వెబ్సైట్లో ఇన్సెస్పెక్ట్ ఎడిట్ అప్లికేషన్ ఉపయోగించి చాలన్ రుసుము తగ్గించేవాడు. అనంతరం అట్టి ఛలాన్ను మొబైల్ ద్వారా ఎడిట్ చేసి తిరిగి రైతులకు పంపేవాడు.ఇదే క్రమంలో నిందితులు మొబైల్ ఆప్లికేషన్ను ఉపయోగించి నిందితులు ప్రభుత్వానికి చెల్లించిన రుసుము కు సంబంధించి వెబ్సైట్లో జారీ అయిన రసీదులను చెల్లించాల్సిన దాని కంటే తక్కువగా మార్పు చేసి అనంతరం మార్పు చేసిన రుసుమును మాత్రమే ప్రభుత్వానికి చెల్లించిన నకిలీ చలాన్లను స్థానిక యం.ఆర్.ఓ/ రిజిస్ట్రేషన్ కార్యాలయములో మద్యవర్తుల ద్వారా సమర్పిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ మోసాలకు పాల్పడేవారు. ఈ విధంగా ప్రధాన నిందితులు ఇద్దరు సులభంగా డబ్బు సంపాదించడానికి అలవాటు పడి కావున జనగామ, యాదాద్రి జిల్లాల్లో మీ సేవ, ఆన్లైన్ సర్వీసులు, మద్యవర్తుల వద్ద నమోదు కావాల్సిన ధరణీ, భూ భారతి రిజిస్ట్రేషన్ పత్రాలను ప్రధాన నిందితులు తమ వద్దనే వెబ్ సైట్లో నమోదు చేసేవారు. ఇందుగాను ప్రధాన నిందితులు మిగితా వారికి పది శాతం నుండి 30శాతం వరకు కమిషన్ చెల్లించేవారు.ఈ కేసుకు సంబంధించి జనగామ, యాద్రాద్రి జిల్లాల్లో 1,080 పత్రాలకు సంబందించిన లావా దేవిల్లో నిందితులు మోసాలకు పాల్పడ్డారు. అలాగే ఈ రెండు జిల్లాలో జరిగిన ఈ కుంభకోణానికి సంబంధించి 22 కేసులు నమోదు కాబడ్డాయి. ఇందులో జనగామ జిల్లాలో 7కేసులు, యాదాద్రి జిల్లాలో 15 కేసులు నమోదు కాబడ్డాయని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఈ ముఠా పట్టుకోవడం ప్రతిభ కనబరిచిన జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఎ. ఎస్సీ పండరి చేతన్. జనగామ ఇన్స్పెక్టర్ సత్యనారయణ రెడ్డి, రఘునాథపల్లి సర్కిల్ ఇన్సెస్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో ఇతర ఎస్.ఐలు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో మెరిసిన హుజురాబాద్ విద్యార్థులు

- మాస్టర్ ఎస్కే జలీల్ చేతుల మీదుగా ఘన సన్మానం

నమస్తే ఇందూర్ కరీంనగర్ జనవరి 14



గ్లోబల్ షోటోకాన్ కరాటే అకాడమీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన జి.ఎస్.కె.డి కరాటే అకాడమీ, హుజురాబాద్ విద్యార్థులు జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్--2026లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు 12 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్ సాధించి అకాడమీకి గర్వకారణంగా నిలిచారు.షాడో షోటోకాన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ ఆర్గనైజర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండలోని గిరిజన భవన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించిన ఈ జాతీయస్థాయి పోటీలకు పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. బాలికల విభాగం, బాలుర విభాగాల్లో పోటీ పడిన హుజురాబాద్ విద్యార్థులు వివిధ కేటగిరీల్లో బహుమతులు సాధించారు.ఈ సందర్భంగా విజేత విద్యార్థులను కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.అలాగే హుజురాబాద్ బీఆర్ఎస్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కరాటే శిక్షణ వల్ల ముఖ్యంగా అమ్మాయిలకు ఆత్మవిశ్వాసం, భద్రతతో పాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి దుష్ప్రవర్తనలకు దూరంగా ఉండి క్రీడల వైపు దృష్టి సారించాలని సూచించారు.విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లతో పాటు శాలువాలతో సన్మానం నిర్వహించి, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘ నాయకులు వేల్పుల రత్నం,సదానందం, ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, మాజీ ఎంపీపీ వెంకట్ రాజం, అంబేద్కర్ మాజీ చైర్మన్ మొహమ్మద్ ఖలీద్ హుస్సేన్, రిటైర్డ్ పీటీ సారయ్య, మండల్ యాదగిరి, మహాత్మ జ్యోతిరావు పూలే మాజీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, కొలిపాక సమ్మయ్య, కాంగ్రెస్ మహిళా నాయకురాలు గోస్కుల మధు నాగమణి, లక్ష్మణమూర్తి, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎండీ సలీం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ కోమటిరెడ్డి ఇచ్చిన వాటర్ ప్లాంట్ ఏర్పాటు



మేకార్తి దినపత్రిక జనవరి 16
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ప్రస్తుత తెలంగాణ రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా ఉన్నప్పుడు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం కు వచ్చే భక్తుల సౌకర్యార్థం తన ఎంపీ లాడ్స్ నిధుల వాటర్ ప్లాంట్ మంజూరు చేయడం జరిగింది .

గత కొన్ని రోజులుగా టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల వాటర్ ప్లాంట్ ప్రజలకు అందుబాటులో లేకుండా పోయింది దేవస్థానం నుండి దాన్ని మరమ్మతులు చేయించి ఇప్పుడు భక్తులకు మరియు ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడం జరిగింది .ఈ సందర్భంగా దేవస్థాన పాలకమండలి మరియు మండల కాంగ్రెస్ పార్టీ తరపున కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఆర్యవైశ్య సంఘం వారిచే సంక్రాంతి పండుగ సందర్భంగా నిత్యావసర సరుకుల పంపిణీ



నమస్తే ఇందూర్ న్యూస్ నందిగామ

ఆర్యవైశ్య సంఘం-నందిగామ వారిచే సంఘం నాయకుడు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో నందిగామ వాస్తవ్యులు వస్త్ర వ్యాపారస్తులు సేవాతత్పరులు స్వర్గీయ శ్రీ జవ్వాజి మాధవరావు జన్మదినోత్సవం సందర్భంగా వారి ధర్మపత్ని జవ్వాజి రంగనాయకమ్మ వితరణ తో మకర సంక్రాంతి పర్వదినాన నిరుపేద ఆర్యవైశ్య పది కుటుంబాలకు 16 రకాల నిత్యావసర సరుకులను వారి కుమార్తె హరిక మనుమడు మోక్షజ్ఞ చేతులమీదుగా పంపిణీ గావించారు ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ దివంగత శ్రీ జవ్వాజి మాధవరావు నందిగామ లోని అనేక దేవాలయాలకు విరాళములు ఇచ్చారని ఆధ్యాత్మిక సామాజిక సేవకులని కొనియాడారు వారిని స్మరిస్తూ పది కుటుంబాలకు బియ్యం మరియు అనేక రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయించటం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పబ్బతి జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఖాయం

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

నమస్తే ఇందూర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 14

పాత పాల్వంచలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కొత్వాల




తెలంగాణా రాష్ట్రం లో ఫిబ్రవరి నెలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్ లో మెజారిటీ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మెన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం పాత పాల్వంచ లో జరిగిన ఎన్నికల ప్రచారాన్నీ కొత్వాల ప్రారంభించారు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన గోడ పత్రాలను ఆయన ఆవిష్కరించారు.ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలన్ని ప్రజాభిమానంతో కొత్తగూడెం కార్పొరేషన్ లోని 60 డివిజన్ లలో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్,అభ్యర్థులు విజయం సాధించి మేయర్ పీఠం ఎక్కడం ఖాయం అన్నారు.అదే విధంగా పాల్వంచ లోని 27 డివిజన్ లలో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పని చేసి కాంగ్రెస్ గెలుపుకు కంకణం కట్టుకుని ప్రచారం గావించాలని కొత్వాలఅన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వజ్జల రాము కొండూరి లక్ష్మణ్ బొందిల బాలు వెంకట కృష్ణ సంపత్ ధర్మరాజుల రమేష్ యాట రాఘవ యాట వినయ్ యాట నరసింహారావు పానుగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# కనుమ శుభాకాంక్షలు

- మూరరుగేషన్ వేళ్ళు.



శేరిలింగంపల్లి,జనవరి 14 : న్యాయమ్ న్యూస్
శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, రైతన్నలకు, యువతకు మకర సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. భోగి మంటల వెలుగులు ప్రతి కుటుంబ జీవితం నుంచి అంధకారాన్ని తొలగించాలని, సంక్రాంతి కాంతులు ప్రతి ఇంట సిరిసంపదలను నింపాలని, కనుమ పండుగ మన భారతీయ సంస్కృతి సంప్రదాయాలను మరింత పదిలం చేయాలని ఆకాంక్షిస్తున్నాను.ఈ ఉత్తరాయణ పుణ్యకాలంలో ప్రతి ఒక్కరి జీవితంలో సమృద్ధి, శుభఫలితాలు కలగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. నియోజకవర్గ అభివృద్ధిలో యువత పాత్ర ఎంతో కీలకమైనది. ఈ పండుగ యువతలో కొత్త ఉత్సాహాన్ని, ఆశయాలను నింపి సమాజ సేవకు ప్రేరణ కలిగించాలి. శేరిలింగంపల్లి ప్రజల సంక్షేమం కోసం, ప్రాంత ప్రగతి కోసం నా వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ సంక్రాంతి పండుగ మీ కుటుంబాల్లో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలు నింపాలని కోరుకున్నారు.

## లక్ష్మాపూర్ గ్రామంలో కనుమ పండుగ సందర్భంగా వాలీబాల్ స్పోర్ట్స్ నిర్వహించినారు

ముఖ్య అతిథులు మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్



మూడు చింతలపల్లి జనవరి 14 న్యాయం న్యూస్:
మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధిలోని లక్ష్మాపూర్ గ్రామంలో ఈరోజు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వాలీబాల్ పోటీలు నిర్వహించారు గ్రామ సీనియర్ నాయకులు బండి జగన్నాథం మరియాల వీరేశం గుప్తా కలిసి ఈ పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి .ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసకాయ వెంకటేశం మాట్లాడుతూ ఇలాంటి పోటీలు నిర్వహించడం యువకులను క్రీడల పట్ల ప్రోత్సహించడం అభినందనీయం యువతి యువకులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని క్రీడలు అంటే నాకు కూడా చాలా ఇష్టం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీనియర్ నాయకులువేణుగోపాలరావు వైద్యనాథ్ మంద స్వామి కటికల గోపి అంగడి కృష్ణ మురళి గౌడ్ సంతోష్ గౌడ్ బండి రవీందర్ శంకర్ గౌడ్ సందీప్ బాలకృష్ణ ప్రేమ్ కుమార్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు

## మూడు చింతలపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సమావేశము

మూడు చింతలపల్లి జనవరి 14 న్యాయం న్యూస్:



మూడు చింతలపల్లి మున్సిపల్ గ్రామ కమిటీ సమావేశం
కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మూడు చింతలపల్లి మున్సిపల్ అధ్యక్షులు దోసకాయల వెంకటేశం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో రానున్న రోజుల్లో ఎలక్షన్లో ఏ విధంగా ముందుకు వెళ్లాలో చర్చించుకోవడం తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో చర్చించడం జరిగినది.సమావేశంలో ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ మూడు చింతలపల్లి విలేజ్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి లక్ష్మారెడ్డి ,వేణుగోపాల్ రావు ,మ్వెంకటరమణా రెడ్డి, జగ్రిపోతులనరసింహులు , రాజేంద్ర ప్రసాద్ మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు భోగి, మకరసంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు : ఎమ్మెల్యే జారే

న్యాయం న్యూస్: కొత్తగూడెం జిల్లా



అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ భోగి పండుగ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగి పండుగ ప్రతి ఇంటా ఆనందం, ఆశ, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. పంటలు పండే ఈ శుభ సందర్భంలో రైతాంగానికి మంచి దిగుబడులు, వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి కలగాలని, రైతు కుటుంబాలు ఆర్థికంగా బలపడాలని కోరుకున్నారు. అలాగే యువత విద్య, ఉద్యోగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని, పిల్లలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భోగి పండుగ ద్వారా ప్రతి కుటుంబంలో శాంతి, సౌఖ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి తన కార్యాలయం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. భోగి పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని కోరుతూ, మరోసారి అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

10

# బిజెపి బీఆర్ఎస్ ఆటలు సాగవు

- కరీంనగర్లో కాంగ్రెస్ ఇక తిరుగులేదు
- ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ దే విజయం..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..
- కాంగ్రెస్ లో పలువురు బిజెపి నాయకుల చేరిక..



న్యాయం న్యూస్:
ఇకపై కరీంనగర్లో బిజెపి బీఆర్ఎస్ ఆటలు సాగవనీ, ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.కరీంనగర్లో బుధవారం 39 వ డివిజన్ కు చెందిన బిజెపి నాయకుడు తంగెళ్ల విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాజేందర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్లో కాంగ్రెస్ కు ఇక తిరుగు లేదని ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి తీరుతుందని తెలిపారు. ప్రస్తుతం బిజెపి బీఆర్ఎస్ పార్టీని కరీంనగర్ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని తెలిపారు. బిజెపి నేతలు వి ప్రసాద్ ఎం ప్రవీణ్ గణేషు ఎస్ అనిల్ ఎస్ అశోక్ ఎస్ మార్కండేయులు సంపత్ క్రాంతి సిలగాని రవి వద్నాల రాజమౌళి ఎస్ ప్రవీణ్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ తో పాటు పలువురు ఉన్నారు.

వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు.. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు బుధవారం ఏకాదశి పురస్కరించుకొని కరీంనగర్ మార్కెట్ రోడ్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు అర్చకులు రాజేంద్ర రావు పేరిట అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

# ప్రవాస భారతీయుల మానవత్వం: కిడ్నీ బాధితుడికి రూ. 1.36 లక్షల విరాళం

న్యాయం న్యూస్:
మల్యాల మండల కేంద్రానికి చెందిన గడికొప్పుల మహేష్ (32) అనే యువకుడు గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన మహేష్ వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ యూరప్ అసోసియేషన్ (టీఈఏ) సభ్యులు మరియు ఇండియాలోని అతని మిత్రులు తక్షణమే స్పందించారు.?రూ. 1,36,000/- ఆర్థిక సాయం:బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో టీఈఏ ప్రతినిధులు, మహేష్ మిత్రులు విరాళాలు సేకరించారు. సేకరించిన మొత్తం రూ. 1,36,000/- లను బుధవారం ఉదయం మహేష్ కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో మహేష్ కుటుంబానికి అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు.సొంత గడ్డపై ఉన్న తోటి సోదరుడి కష్టాన్ని గుర్తించి, వేల మైళ్ల



దూరంలో ఉన్నప్పటికీ స్పందించిన తెలంగాణ యూరప్ అసోసియేషన్ సభ్యులను స్థానికులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, బాధితుడి స్నేహితులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. మానవతా దృక్పథంతో స్పందించిన ప్రతి ఒక్కరికీ మహేష్ కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో మెరిసిన హుజురాబాద్ విద్యార్థులు

- మాస్టర్ ఎస్కే జలీల్ చేతుల మీదుగా ఘన సన్మానం



న్యాయం న్యూస్:
గ్లోబల్ షోటోకాన్ కరాటే అకాడమీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రముఖ కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన జి.ఎస్.కె.డి కరాటే అకాడమీ, హుజురాబాద్ విద్యార్థులు జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్--2026లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు 12 గోల్డ్ మెడల్స్, 2 సిల్వర్ మెడల్స్ సాధించి అకాడమీకి గర్వకారణంగా నిలిచారు.షాడో షోటోకాన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే అకాడమీ ఆర్గనైజర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండలోని గిరిజన భవన్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించిన ఈ జాతీయస్థాయి పోటీలకు పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. బాలికల విభాగం, బాలుర విభాగాల్లో పోటీ పడిన హుజురాబాద్ విద్యార్థులు వివిధ కేటగిరీల్లో బహుమతులు సాధించారు.ఈ సందర్భంగా విజేత విద్యార్థులను కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు.అలాగే హుజురాబాద్ బీఆర్ఎస్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, కరాటే శిక్షణ వల్ల ముఖ్యంగా అమ్మాయిలకు ఆత్మవిశ్వాసం, భద్రతతో పాటు క్రమశిక్షణ అలవడుతుందన్నారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి దుష్ప్రవర్తనలకు దూరంగా ఉండి క్రీడల వైపు దృష్టి సారించాలని సూచించారు.విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లతో పాటు శాలువాలతో సన్మానం నిర్వహించి, రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని నాయకులు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాసంఘ నాయకులు వేల్పుల రత్నం,సదానందం, ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, మాజీ ఎంపీపీ వెంకట్ రాజం, అంబేద్కర్ మాజీ చైర్మన్ మొహమ్మద్ ఖలీద్ హుస్సేన్, రిటైర్డ్ పీటీ సారయ్య, మండల్ యాదగిరి, మహాత్మ జ్యోతిరావు పూలే మాజీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్ పటేల్, కొలిపాక సమ్మయ్య, కాంగ్రెస్ మహిళా నాయకురాలు గోస్కుల మధు నాగమణి, లక్ష్మణమూర్తి, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎండీ సలీం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం వారిచే సంక్రాంతి పండుగ సందర్భంగా నిత్యావసర సరుకుల పంపిణీ



న్యాయం న్యూస్:
ఆర్యవైశ్య సంఘం-నందిగామ వారిచే సంఘం నాయకుడు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో నందిగామ వాస్తవ్యులు వస్త్ర వ్యాపారస్తులు సేవాతత్పరులు స్వర్గీయ శ్రీ జవ్వాజి మాధవరావు జన్మదినోత్సవం సందర్భంగా వారి ధర్మపత్ని జవ్వాజి రంగనాయకమ్మ వితరణ తో మకర సంక్రాంతి పర్వదినాన నిరుపేద ఆర్యవైశ్య పది కుటుంబాలకు 16 రకాల నిత్యావసర సరుకులను వారి కుమార్తె హారిక మనుమడు మోక్షజ్ఞ చేతులమీదుగా పంపిణీ గావించారు ఈ సందర్భంగా కార్యక్రమం నిర్వాహకులు పారేపల్లి సాయిబాబు మాట్లాడుతూ దివంగత శ్రీ జవ్వాజి మాధవరావు నందిగామ లోని అనేక దేవాలయాలకు విరాళములు ఇచ్చారని ఆధ్యాత్మిక సామాజిక సేవకులని కొనియాడారు వారిని స్మరిస్తూ పది కుటుంబాలకు బియ్యం మరియు అనేక రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయించటం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పబ్బతి జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మెజారిటీ కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక ఖాయం

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

న్యాయం న్యూస్:
పాత పాల్వంచలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంబించిన కొత్వాల




తెలంగాణా రాష్ట్రం లో ఫిబ్రవరి నెలలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్ లో మెజారిటీ కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం పాత పాల్వంచ లో జరిగిన ఎన్నికల ప్రచారాన్నీ కొత్వాల ప్రారంభించారు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన గోడ పత్రాలను ఆయన ఆవిష్కరించారు.ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలన్ని ప్రజాభిమానంతో కొత్తగూడెం కార్పొరేషన్ లోని 60 డివిజన్ లలో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్,అభ్యర్థులు విజయం సాధించి మేయర్ పీఠం ఎక్కడం ఖాయం అన్నారు.అదే విధంగా పాల్వంచ లోని 27 డివిజన్ లలో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారన్నారు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా పని చేసి కాంగ్రెస్ గెలుపుకు కంకణం కట్టుకుని ప్రచారం గావించాలని కొత్వాలఅన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వజ్జల రాము కొండూరి లక్ష్మణ్ బొందిల బాలు వెంకట కృష్ణ సంపత్ ధర్మరాజుల రమేష్ యాట రాఘవ యాట వినయ్ యాట నరసింహారావు పానుగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# హాస్యం చుట్టూ తిరిగిన కథ అనగనగా ఒకరాజు
# సంక్రాంతికి నవ్వులు పండించిన నవీన్ పోలిశెట్టి

నేటి యువ కథానాయకుల్లో వినోదానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నారు నవీన్ పొలిశెట్టి. ఈ సంక్రాంతికి అలాంటి వినోదాన్ని పంచడానికి 'అనగనగా ఒకరాజుఅంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చారు. గౌరవపురం జమీందార్ గోపరాజు మనవడే రాజు (నవీన్ పొలిశెట్టి). వారసత్వంగా జమీందార్ మనవడు అనే పేరు తప్ప, తాత సంపాదించిన ఆస్తులేమీ మిగలకపోవడంతో ఆర్థిక కష్టాలతో సతమతమవుతూ, పగటి కలలు కంటూ గడుపుతుంటాడు. బాగా డబ్బున్న కుటుంబానికి చెందిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటే జీవితంలో స్థిరపడిపోవచ్చనే నిర్ణయానికొస్తాడు. చారులత (మీనాక్షి చౌదరి)ని చూశాక ఆమే తన రాణి అయితే కష్టాలన్నీ గ్టటెక్కేయొచ్చని భావించి, ఆమె మనసుని గెలచుకోవాలని రంగంలోకి దిగుతాడు. మరి చారులత మనసుని ఎలా గెలిచాడు?ఆమె జీవితంలోకి వచ్చాక రాజు కష్టాలు తొలగిపోయాయా? రాజు రాజకీయాల్లోకి అడుగు పెట్టాల్సిన అవసరం ఎందుకొచ్చింది? తదితర విషయాల్ని తెరపై హృద్యంగా చిత్రీకరించారు. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన ఒక పల్లెటూరి కథ ఇది. కథ, కథనం, పాత్రలు... ఇలా ప్రతిదీ ఇదివరకటి సినిమాల్లో చూసిన అనుభూతినే కలిగిస్తాయి. అయినా సరే, రాజు పాత్ర చేసే హంగామా నవ్విస్తుంది. కథానాయకుడు నవీన్ పొలిశెట్టి తన మార్క్ టైమింగ్‌ని ప్రదర్శిస్తూ, వన్ మేన్ షోలా సినిమాని ముందుకు నడిపించాడు. సంభాషణలు ఈ సినిమాకి ప్రధానబలం.




తన దగ్గరికి సాయం కోసం వచ్చే జనాల కష్టాల్ని వింటూ రాజు పడే అగచాట్లతో సినిమా ముందుకు సాగుతుంది. ఆ సన్నివేశాలన్నీ సాదాసీదాగా అనిపిస్తాయి. పెళ్లిలో శపథం, డబ్బున్న అమ్మాయిల కోసం రాజు చేసే ప్రయత్నాలు, ఆపరేషన్ చారులత ఎపిసోడ్స్ మొదలయ్యాకే అసలు సినిమా మొదలవుతుంది. భీమవరం బాల్మ, రాజుగారి పెళ్లిరో పాటలు సినిమాకి మరింత ఊపుని తీసుకొస్తాయి. ఆ రెండు పాటల చిత్రీకరణ కూడా ఆకట్టుకుంటుంది. చారులత మనసుని గెలిచేందుకు రాజు తన గ్యాంగ్‌తో కలిసి చేసే విన్యాసాలు బాగా నవ్విస్తాయి. విరామ సన్నివేశాలకు ముందు కథలో మలుపు ఆకట్టుకుంటుంది. ద్వితీయార్థంలో కథ పూర్తిగా ఓ కొత్త మలుపుని తీసుకుంటూ, గ్రామ రాజకీయాల నేపథ్యాన్ని ఆవిష్కరిస్తుంది. ప్రథమార్థంలో రాజు డబ్బు కోసం పెద్దింటి అమ్మాయిని పెళ్లి చేసుకోవాలని నిర్ణయించినట్టే, ద్వితీయార్థం కథలోనూ రాజు ఓ ఎత్తుగడ వేస్తాడు. అదే ఈ సినిమాకి కీలకం. ఎన్నికల ప్రచారం, ఊరి జనాన్ని నమ్మించేందుకు కథానాయకుడు పడే అగచాట్ల నేపథ్యం బాగా నవ్విస్తుంది. హీరో స్నేహితులు ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ, అది చూసి ఊరి జనాల ప్రతిస్పందన ఇలా సందర్భోచితంగా మంచి హాస్యం పండుతుంది. సోషల్ మీడియా క్యాంపెయిన్, ఎన్నికల హంగామా సాధారణంగానే అనిపించినా, పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. భార్యాభర్తల మధ్య సంభాషణలు ఒకింత సెంటిమెంట్‌ని పండిస్తాయి. కథ, కథనాల విషయంలో అంచనాలేమీ పెట్టుకోకుండా, సరదాగా కాలక్షేపాన్ని ఆశించి వెళ్లిన ప్రేక్షకులకు తప్పకుండా సంతృప్తినిస్తుందీ చిత్రం. నవీన్ పొలిశెట్టి వన్ మేన్ షోలా ఉంటుంది ఈ సినిమా. ప్రతీ సన్నివేశంలోనూ తెరపై కనిపిస్తూ, నాన్ స్టాప్‌గా సంభాషణలు చెబుతూ అల్లరి చేస్తుంటాడు. చారులత పాత్రలో మీనాక్షి చౌదరి ఆకట్టుకుంటుంది. ఆమెకి ఇందులో ప్రాధాన్యమున్న పాత్రే దక్కింది. ముఖ్యంగా ద్వితీయార్థంలో ఎక్కువ సన్నివేశాల్లో కనిపించింది. హీరో గ్యాంగ్‌లో కనిపించే చమ్మక్ చంద్ర, మహేశ్, బుల్లిరాజుగా సుపరిచితమైన మాస్టర్ రేవంత్ అక్కడక్కడా నవ్వించారు. రావు రమేశ్ పాత్ర ఆకట్టుకుంటుంది. ప్రథమార్థంలో ఓ కొత్త చిట్టి కనిపించి ప్రేక్షకుల్ని సర్‌ప్రైజ్ చేసింది. మిక్కీ జె.మేయర్ పాటలు, నేపథ్య సంగీతంతో సినిమాపై గట్టి ప్రభావమే చూపించారు. కథ, కథనాల కంటే సంభాషణల రచనే ఈ సినిమాకి ప్రధానబలం. బలమైన కథ లేదనే విషయం బయట పడకుండా, హాస్యం పండించేందుకు రచయితలు ప్రయత్నించారు.



# పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌తో పవన్ భేటీ
### తదుపరి ప్రాజెక్ట్ కోసమే అన్న ఊహాగానాలు

సంక్రాంతి పండుగ వేళ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. భోగి పండుగ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సరికొత్త ఆరంభాలకు నాంది పలుకుతూ పవన్ కళ్యాణ్ తన భవిష్యత్తు చిత్రాలపై దృష్టి సారించినట్లు సమాచారం. ఇందులో భాగంగానే ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టి.జి. విశ్వప్రసాద్‌తో పవన్ కళ్యాణ్ ఈరోజు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గతంలో వీరి మధ్య జరిగిన ప్రాథమిక చర్చలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో రాబోయే భారీ ప్రాజెక్టుల గురించి ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' భాగస్వామ్యంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించబోయే చిత్రాలకు సంబంధించి ఈ చర్చలు జరిగినట్లు సమాచారం. రాజకీయ బాధ్యతలతో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, తన కోసం ఎదురుచూస్తున్న నిర్మాతలు, అభిమానుల కోసం తన సినీ కమిట్‌మెంట్లను వేగవంతం చేయాలని పవన్ భావిస్తున్నారు. ఈ భేటీతో పవన్ కళ్యాణ్ నెక్స్ట్ లైన్-అప్‌పై స్పష్టత రావడంతో మెగా ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలోనే వెలువడే అవకాశం ఉంది.

# వేసవికి అమ్మాయి.. అబ్బాయి వస్తున్నారు

నటి రవీనా టాండన్ కుమార్తెగా గతేడాది 'ఆజాద్' సినిమాతో వెండితెరకు పరిచయమయ్యింది యువకథనాయిక రషా థడానీ. త్వరలో 'శ్రీనివాస మంగాపురం' సినిమాతో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించడానికి ముస్తాబవుతోన్న ఈ భామ ఖాతాలో 'లైకే లైకా' అనే సినిమా ఉన్న సంగతి తెలిసిందే. భోజ్‌పురిలో లైకే అంటే అమ్మాయి.. లైకా అంటే అబ్బాయని అర్థం. ఆమె.. 'ముంజ్య' ఫేమ్ అభయ్ వర్మ జంటగా నటిస్తున్న చిత్రమిది. సౌరభ్ గుప్తా దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను వేసవిలో థియేటర్లలోకి తీసుకొస్తున్నట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది చిత్రబృందం. "ప్రేమను సంపాదించుకోండి" అనే వ్యాఖ్యను జోడించింది. దీన్ని కొత్తతరం యాక్షన్ రొమాంటిక్ కామెడీ చిత్రంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది. మరి ఈ అమ్మాయి, అబ్బాయిల ప్రేమ కబుర్లేంటో తెలుసుకోవాలంటే ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే.



# నేనెందుకు క్షమాపణలు చెప్పాలి: మైలకా అరోరా

ఐటమ్ సాంగ్స్‌తోనే ప్రత్యేక క్రేజ్ సొంతం చేసుకున్నారు నటి మలైకా అరోరా. ఆమె చేసిన కొన్ని పాటలు సినిమాకే హైలైట్‌గా నిలిచాయి. గతేడాది కూడా రెండు పాటల్లో మలైకా మెరిశారు. కొందరు ఆమెను ఈ విషయంలో ట్రోల్ చేయగా.. తాజాగా ఆమె స్పందించారు. ఆ పాటల వల్ల తనకు శక్తి వస్తుందని తెలిపారు. తాను చేసిన ఐటమ్ సాంగ్స్ విషయంలో ఎవరికీ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.

'నేను డ్యాన్స్ చేయడం ఎందుకు తగ్గించాలి. ఆ విషయంలో క్షమాపణలు ఎందుకు చెప్పాలి. ట్రోల్స్ ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. డ్యాన్స్ చేయడం గొప్ప విషయం. అదో కళ. నిజమైన గౌరవంతో దాన్ని ఆస్వాదించాలి. 52 ఏళ్ల వయసులో నేను ఇలాంటి పాటల్లో హుషారుగా డ్యాన్స్ చేయగలుగుతున్నానంటే అది నా అదృష్టం. నేను సరైన మార్గంలోనే ప్రయాణిస్తున్నాను. ఇలాంటి పాటలతో అలరించడం నాకు చాలా శక్తినిస్తుంది. నన్ను చూసి మరికొందరు మహిళలు ఇలా హుషారుగా ఉంటే నాకు దానికి మించిన ఆనందం మరొకటి ఉండదు'



అని మలైకా అన్నారు. 'ఛల్ ఛయ్య ఛయ్య ఛయ్య'.. 'మున్నీ బద్నామ్ హుయీ'.. నుంచి 'అనార్కలీ డిస్కో చాలి' వరకూ ఎన్నో పాటల్లో మలైకా తన కిర్రాక్ డ్యాన్స్‌తో అభిమానులను అలరించారు. గతేడాది కూడా హనీ సింగ్‌తో కలిసి 'చిల్‌గమ్', ఆదిత్య సర్పోదర్ దర్శకత్వంలో వచ్చిన 'థామా'లో రష్మికతో కలిసి పాయిజన్ బేబీతో ఆకట్టుకున్నారు.

# మన శంకరవరప్రసాద్ కలెక్షన్ల దూకుడు
### రెండ్రోజులకే వందకోట్ల క్లబ్‌లో చేరిక
### కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్న దర్శకుడు


ఈ పండగకు అగ్ర హీరో చిరంజీవి శంకరవరప్రసాద్‌గా సందడి చేస్తూ విజయాన్ని సొంతం చేసుకున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఆయన నటించిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న ప్రేక్షకుల ముందుకువచ్చి ఫ్యామిలీ ఆడియన్స్‌ను అలరిస్తోంది. మొదటిరోజు రూ.84 కోట్లు వసూలు చేసిన ఈ సినిమా



రెండో రోజూ కూడా బాక్సాఫీస్ వద్ద దూకుడు కొనసాగించింది. తాజాగా దీని రెండు రోజుల కలెక్షన్లను నిర్మాణసంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా 48 గంటల్లో రూ.120 కోట్లు వసూలు చేసినట్లు తెలుపుతూ పోస్టర్ విడుదల చేసింది. ఈ సినిమా వంద కోట్లు దాటడంపై అనిల్ రావిపూడి ఆనందం వ్యక్తంచేశారు. వరుసగా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరిన తన ఆరో చిత్రమిదని పేర్కొన్నారు. అసలు సంక్రాంతి ఇప్పటినుంచి మొదలవుతుందని అందరూ ఈ చిత్రాన్ని థియేటర్‌లో చూసి ఆనందించాలని కోరారు. తనకు ఇంతకుమించిన సంక్రాంతి గిఫ్ట్ మరొకటి ఉండదన్నారు. ఇక ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్‌మై షోలో గంటకు 24 వేల టికెట్స్ అమ్ముడవుతున్నాయని నిర్మాణ సంస్థ పేర్కొంది. ఈ పండగకు బ్లాక్‌బస్టర్ హిట్ సొంతం చేసుకున్న చిత్రమిదని ప్రపంచవ్యాప్తంగా మంచి ఆదరణ లభిస్తుందన్నారు. 'మన శంకరవరప్రసాద్ గారు' విజయం సాధించడంతో చిత్రబృందం తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించింది. 25 రోజుల్లో స్క్రిప్ట్ పూర్తి చేసినట్లు అనిల్‌రావిపూడి తెలిపారు. ఛాలెంజ్‌గా తీసుకుని సినిమాను పూర్తి చేసినట్లు చెప్పారు. ఇక తన అంచనా ప్రకారం ఈ చిత్రానికి రూ.400 నుంచి 500 కోట్లు వస్తాయని నిర్మాత సాహు గారపాటి తెలిపారు. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు. 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాన్ని అందుకుంది. దీంతో చిత్రబృందం తాజాగా సెలబ్రేషన్స్ చేసుకుంది. దర్శకనిర్మాతలతో పాటు చిరంజీవి, వెంకటేశ్, రామ్ చరణ్ ఆ సెలబ్రేషన్స్‌లో పాల్గొని కేక్ కట్ సందడి చేశారు.

# అసలైన విజయం ఇదే

మరీ ఎక్కువగా ఎదురు చూడాల్సిన అవసరం లేకుండా... నటిగా తొలి అడుగులు వేస్తున్న సమయంలోనే శ్రీలీల అగ్ర హీరోలతో కలిసి నటించే అవకాశాల్ని అందుకుంది. ఆ అవకాశాలకు తగ్గట్టుగానే ఆమె తన అందంతో ప్రేక్షకుల్ని ఆకర్షించింది. హుషారైన డ్యాన్స్‌తో కమర్షియల్ సినిమాలకు తగ్గ కథనాయిక అనిపించుకుంది. తెలుగు సినిమాల్లో ఆమెకు పాటలతోనే ఎక్కువగా పేరొచ్చింది. అయితే ఇప్పుడు తన నటనకీ గుర్తింపు లభించిందనే ఆనందంలో ఉంది ఈ అచ్చ తెలుగమ్మాయి. ఇటీవలే శ్రీలీల తమిళంలో 'పరాశక్తి' చిత్రంలో నటించింది. ఆ సినిమాకి అక్కడ మిశ్రమ స్పందన లభించినా, శ్రీలీల నటనకి మాత్రం మంచి పేరొచ్చింది. అదే విషయాన్నే ఆమె ఓ వేడుకలో ప్రస్తావిస్తూ... ఎప్పుడూ పాటలు, డ్యాన్సులతోనే తనని గుర్తించేవారని, అందుకు భిన్నంగా మొట్ట మొదటిసారి పూర్తిగా తన నటన గురించే మాట్లాడుతున్నారని అంది. ప్రేక్షకులు, పరిశ్రమ నుంచి ప్రశంసలు లభిస్తుండడం ప్రత్యేకమైన అనుభూతిని పంచుతోందని, అసలైన విజయం ఇప్పుడు దక్కిందనే భావనలో ఉన్నానని చెప్పుకొచ్చింది శ్రీలీల. తమిళంలో ఆమె చేసిన తొలి సినిమా ఇదే. త్వరలోనే హిందీలోకీ అడుగు పెట్టనుంది.



PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com